RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



15 జూన్ 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:14

## రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ

**హైదరాబాద్ హైటెక్స్‌లో వైభవంగా తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి చేతుల మీదుగా అవార్డుల అందజేత**

**'పుష్ప-2' చిత్రానికి ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌కు పురస్కారం**

**ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి)**

**ఉత్తమ హిస్టారికల్ ఫిల్మ్‌గా 'రజాకార్', ఉత్తమ తొలి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు'**






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరై, చలనచిత్ర రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు కళాకారులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందజేశారు.ప్రముఖ నటుడు అల్లు అర్జున్ 'పుష్ప-2' సినిమాలో కనబరిచిన అద్భుతమైన నటనకు గాను ఉత్తమ నటుడిగా తెలంగాణ ప్రభుత్వ గద్దర్ అవార్డును అందుకున్నారు. ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించిన విషయం తెలిసిందే. ఈ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన స్వీకరించారు.

ఈ వేడుకలో పలు విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. 2024 సంవత్సరానికి గాను 'కల్కి' చిత్రానికి దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. చారిత్రక కథాంశంతో తెరకెక్కిన 'రజాకార్' చిత్రం ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా నిలవగా, 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తొలి చిత్రంగా అవార్డును దక్కించుకుంది.

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 'కాంతారావు ఫిల్మ్ అవార్డ్'ను విజయ దేవరకొండ, 'బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డ్'ను సుకుమార్, 'రఘుపతి వెంకయ్య అవార్డ్'ను యండమూరి వీరేంద్రనాథ్, 'నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డ్'ను అట్లూరి పూర్ణ చంద్రరావు, 'పైడి జైరాజ్ అవార్డ్'ను మణిరత్నం అందుకున్నారు.

## ఎపి జల దోపిడికి బిజెపి పూర్తి మద్దతు: హరీష్ రావు



హైదరాబాద్ జూన్ 14 : ఆంధ్రప్రదేశ్ జల దోపిడికి పాల్పడుతోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఎపి నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ బిజెపి నేతలు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్ లో బనకచర్ల ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎపి జల దోపిడికి బిజెపికి పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. న్యాయబద్ధంగా రెండు రాష్ట్రాలకు కేంద్రం నీళ్లు పంచాలని.. కానీ ఎపికి బిజెపి మద్దతు తెలుపుతుందని చెప్పారు.పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే నియంత్రించాల్సిన కేంద్రం.. నిధులిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తుందని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, బండి సంజయ్.. ప్రధాన మంత్రితో మాట్లాడి ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎపి జల దోపిడిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి బనకచర్లను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని.. లేకపోతే, బిఆర్ఎస్ ప్రజా పోరాటానికి, న్యాయ పోరాటానికి శ్రీకారం చుడుతుందని హరీష్ రావు అన్నారు.

## బలవంతంగా అప్పు వసూలు చేస్తే ఐదేళ్ల జైలు శిక్ష

### శాసనభలో బిల్లు ప్రవేశపెట్టిన తమిళనాడు ప్రభుత్వం,ఆమోదించిన గవర్నర్




ప్రజల వద్ద కొన్ని రుణసంస్థలు బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నాయని, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకుంటున్నాయని ఇలాంటి సంఘటనలు ఆపడానికే ఈ బిల్లు ప్రవేశపెట్టామని తెలిపిన తమిళనాడు ప్రభుత్వం ఇకపై ప్రజల వద్ద బలవంతంగా రుణాలు వసూలు చేసినా, రుణేతర ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసినా ఐదేళ్ల జైలు శిక్ష తప్పదని హెచ్చరించిన తమిళనాడు ప్రభుత్వం రుణసంస్థల ఒత్తిడితో ఎవరైనా బలవన్మరణానికి పాల్పడితే, ఆ సంస్థ నిర్వాహకులకు బెయిల్ రాకుండా జైలు శిక్ష అమలు చేసే విధంగా ఈ బిల్లును రూపొందించామని పేర్కొన్న స్టాలిన్ ప్రభుత్వం

## బీసీలలో ఐక్యత లోపించింది

### పార్టీలకుఅతీతంగా ఏకం కావాలి టీపీసీసీ చీఫ్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ బీసీలలో ఐక్యత లోపించిందని బీసీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా బీసీలు ఏకం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.నాంపల్లిలో జరిగిన ఓబీసీ పోరుబాట పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. కేంద్రం తీసుకున్న కుల గణన నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంగా అభివర్ణించారు.

కుల గణనతో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోగలిగారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనల్లో నుంచి పుట్టిందే కుల సర్వే అన్నారు. చాలా వరకు బీసీలను ఓటు సాధనాలుగానే చూశారని.. మా వాటా మాకు కావాలి అనే స్థాయికి బీసీలు ఎదిగారు. సమాజంలో ఎవరి వాట వారికే సిద్ధాంతానికి కట్టుబడి పారదర్శకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వే నిర్వహించిందన్నారు.కుల సర్వేను వ్యతిరేకించిన కేంద్రంలోని బీజేపీ సైతం జనగణనతో పాటు కుల గణన చేపడతామని ప్రకటించింది. ఖర్గే,రాహుల్ గాంధీ సమక్షంలో కుల సర్వే పై దేశ వ్యాప్తంగా చేపడుతామన్నారు.

## సీఎంకు కర్మన్‌ఘాట్ ఆంజనేయ ఆశీస్సులు





**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయం నూతన పాలకమండలి చైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో లావణ్య, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించిన ఆలయ అర్చకులు

## మక్తల్ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటా

## మంత్రి వాకిటి శ్రీహరి



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** గాంధీ భవన్ లో పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన మంత్రి వాకిటి శ్రీహరి

మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

నాకు మంత్రి పదవి ఇచ్చినందుకు బాధ్యత గా నిర్వహిస్తా

నాకు మంత్రిగా అవకాశం ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి,పీసీసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు జీవితాంతం రుణపడి ఉంటా

నేను చచ్చే వరకు ప్రజల్లో ఉండి, ప్రజలకు సేవ చేస్తా

మక్తల్ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటా

రాహుల్ గాంధీ ఆలోచన మేరకే రాష్ట్రంలో కులగణన చేసిన ముక్య మంత్రి రేవంత్ రెడ్డి

రాజాకీయల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నేను మంత్రి కావడానికి బహబూబ్నగర్ ఎమ్మెల్యేలందరు సపోర్ట్ చేశారు...వారికి ప్రత్యేక ధన్యవాదాలు.ఖ

ప్రజాబలం

15 జూన్ 2025 ఆదివారం

# భారత్ రుద్రాస్త్ర, భార్గవాస్త్ర...

భారత సాయుధ దళాలు ఆధునిక యుద్ధ సాంకేతికతలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయి. ఇప్పటికే దేశీయంగా అనేక ఆయుధాలు రూపొందించుకోవడంతోపాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. ఇదే సమయంలో విదేశాల నుంచి కూడా అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (రాఆంఒ) రూపొందించిన 'రుద్రాస్త్ర' అనే హైబ్రిడ్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ మానవ రహిత విమానం (యూఏవీ)2025, జూన్ 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించబడింది. దీనిని నిఘా, రక్షణ, గుర్తింపు, కచ్చితమైన దాడుల కోసం రూపొందించారు. ఇది భారత సైన్యానికి బహుముఖ సామర్థ్యాలను అందిస్తుంది. తాజా పరీక్ష భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది.రుద్రాస్త్ర యూఏవీ 50 కిలోమీటర్ల మిషన్ పరిధిలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది, రియల్?టైమ్ వీడియో ఫీడ్‌ను స్థిరంగా అందించడంతోపాటు, సురక్షితంగా లాంచింగ్ పాయింట్‌కు తిరిగి వచ్చింది. లక్ష్యంపై చక్కర్లు కొట్టే సామర్థ్యంతో దీని మొత్తం పరిధి 170 కిలోమీటర్లకు చేరుకుంటుంది. ఇది 1.5 గంటల పాటు నిరంతరాయంగా గగనతలంలో ప్రయాణించగలదు. పరీక్ష సమయంలో, ఈ యూఏవీ యాంటీ?పర్సనల్ వార్‌హెడ్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంపై ప్రయోగించి, భూమికి సమీపంలో ఉన్నప్పుడు పేల్చడంలో విజయవంతమైంది. ఈ పరీక్ష భారత సైన్యం నిర్దేశించిన కఠిన ప్రమాణాలను అందుకుంది, ఈ రుద్రాస్త్ర బహుముఖ సామర్థ్యాలను నిరూపించింది.భారత్ డ్రోన్ యుద్ధ సాంకేతికతలో వేగంగా ముందుకు సాగుతోంది. రుద్రాస్త్రతోపాటు, సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ మరో కీలకమైన ఆయుధం, 'భార్గవాస్త్ర' అనే యాంటీ?డ్రోన్ వ్యవస్థను 2025 మే 13న ఒడిశాలోని సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించింది. ఈ వ్యవస్థ డ్రోన్ సమూహాలను నిష్క్రియం చేయడానికి మైక్రో?రాకెట్లను ఉపయోగిస్తుంది, ఇది ఆధునిక యుద్ధంలో డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడానికి కీలకమైన సాధనంగా నిలుస్తుంది.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రుస్తుం సిరీస్ డ్రోన్లను అభివృద్ధి చేస్తోంది, ఇవి మధ్యస్థ ఎత్తులో ఎక్కువ సమయం ప్రయాణించే సామర్థ్యంతో రూపొందించబడ్డాయి. ఇవి నిఘా, యుద్ధం సామగ్రి సరఫరా కోసం ఉపయోగపడతాయి. అదానీ డిఫెన్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ సంస్థలు కూడా అధునాతన డ్రోన్ తయారీలో పాల్గొంటున్నాయి. ఇవి సరిహద్దు రక్షణ, యుద్ధ వ్యూహాలను మెరుగుపరుస్తున్నాయి.2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో, ఇజ్రాయెల్ సాంకేతికత సహాయంతో బెంగళూరులోని ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ రూపొందించిన స్కైస్ట్రైకర్ కామికేజ్ (ఆత్మాహుతి) డ్రోన్లను భారత సైన్యం విజయవంతంగా ఉపయోగించింది. ఈ డ్రోన్లు పాకిస్థాన్ రాడార్లు, కాన్వాయ్‌లు, ఇతర కీలక స్థావరాలను నాశనం చేశాయి. ఇది భారత్ డ్రోన్ యుద్ధ సామర్థ్యాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసింది.రుద్రాస్త్ర యూఏవీ, భార్గవాస్త్ర వంటి స్వదేశీ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో సాంకేతిక స్వావలంబన దిశగా దూసుకెళ్తున్నాయి. ఈ వ్యవస్థలు ఆధునిక యుద్ధంలో కీలకమైన డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడంతోపాటు, నిఘా, కచ్చితమైన దాడులు, సరిహద్దు రక్షణలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. ఆఖీఆూ, రాఆంఒ ఇతర సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ, భారత సైన్యాన్ని అత్యాధునిక యుద్ధ సామర్థ్యాలతో బలోపేతం చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో స్కైస్ట్రైకర్ డ్రోన్ల వినియోగం భారత్?ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం ఫలితాలను ప్రదర్శించింది. ఈ విజయాలు భారత్‌ను డ్రోన్ యుద్ధ సాంకేతికతలో ప్రపంచ నాయకుడిగా నిలపడానికి దోహదపడతాయి. అయితే, ఈ సాంకేతికతలను మరింత సమర్థవంతంగా, స్థిరమైన ఉత్పత్తి, శిక్షణతో అమలు చేయడం భవిష్యత్తులో కీలకం.రుద్రాస్త్ర, భార్గవాస్త్ర, స్కైస్ట్రైకర్ వంటి డ్రోన్ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత, అంతర్జాతీయ సహకార సమ్మేళనాన్ని సూచిస్తున్నాయి. ఈ పురోగతులు భారత సాయుధ దళాలను ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తూ, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి.

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించండి వేతనాలు పెంచాలి

**ఖాళీగా ఉన్నఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయండి**

**సీఎం రేవంత్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి**



ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి సిబ్బంది. వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని, పెండిరగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి గత నెల అన్ని కలెక్టర్ ఆఫీసుల మందు ఆందోళన నిర్వహించి ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నుండి నాలుగు నెలల మధ్యలో కూలీల బకాయిలు ఉన్నాయి. దరఖాస్తు పెట్టుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. జాబు కార్డులో కొత్తగా పేర్లు యాడ్ చేసుకోవడం అవకాశం లేదు . దీనివలన పనిచేయడానికి సిద్ధంగా ఉన్న అనేకమంది పనికి దూరం అవుతున్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవు. పే స్లిప్పు ఇవ్వడం లేదు. తెలంగాణ ఏర్పడిన వాటి నుండి ప్రభుత్వం వైపు నుండి ఇవ్వలేదు. సమ్మర్ అలవెన్స్ అమలు కావడం లేదు. లోకల్ ట్రావెల్స్ అందమైన ఇవ్వడం లేదు. గ్రామపంచాయతీల నుండి మంచినీరు త్రాగడానికి అందించడం లేదు. అనేక గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు లేరు. సీనియర్ మేట్స్ మాత్రమే పనిని చేపిస్తున్న వారికి ప్రత్యేక గుర్తింపు కానీ ప్రభుత్వం అయిపోయింది ఆర్థిక సహకారంగా లేదు. ఖాళీగా ఉన్న ఫీల్ అసిస్టెంట్లు స్థానంలో సీనియర్ నాయకులతో భర్తీ చేయాలి. వాచర్ సీనియర్ మేట్లకు ప్రత్యేక పని దినాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని విస్తరింప జెసి 150 రోజులు పని దినాలు కల్పించాలి. రోజు కూలి రూ 400 అమలు చేయాలని కోరుతున్నాం.

ఉదయం పూట సాయంత్రం పూట రెండుసార్లు పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయడం నెట్ సపోర్ట్ లేని దగ్గర సాధ్యం కావడం లేదు దీనివల్ల పనిచేసిన కూలీలు ఫోటోలు అప్లోడ్ గాక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే దీని రద్దు చేయాలని కోరుతున్నాం. ఆన్లైన్ ఆధార్ కార్డు ఆధారంగా చెల్లించే పేమెంట్ పేరుతో ఆధార్ కార్డు లేని వారికి పనిని చూపకుండా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. కొలతల పేరు మీద ప్రభుత్వ నిర్ణయించిన వేతనాన్ని పడకుండా చేస్తున్నారు కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని కూలీలకు ఇవ్వాలని కోరుతున్నాం. గతంలో మాదిరి పోస్ట్ ఆఫీస్ ల ద్వారా గ్రామాలలో వేతనాలు చెల్లించే డ్కెరెక్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రమాదాలు జరిగినప్పుడు పని ప్రదేశంలో మెడికల్ కిట్ తో పాటు ఏ ఆసుపత్రిలోన్కెనా ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం కల్పించాలి చనిపోయిన వారికి 25 లక్షల ఎక్స్రేషియో చెల్లించాలని కోరుతున్నాం.

డిమాండ్స్

1. పెండిరగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి.
2. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలి పాత జాబ్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం కోసం వెబ్ సైట్ ను ఓపెన్ గా ఉంచాలి.
3. పట్టణ ప్రాంతాల కూలీలకు పని విస్తరింప చేయాలి.
4. పని దినాలు 200 రోజులకు రోజు కూలీ 600 రూపాయలకు పెంచాలి.
5. మనిషికి ఒక జాబు కార్డు ఇవ్వాలి. పని దినాలు 200 రోజులకు పెంచాలి.
6. పే స్లిప్పు ఇవ్వాలి . గ్రామంలో వేతనాలు చెల్లించాలి. దూర ప్రాంతాల పనికి వెళ్లే వారికి లోకల్ ట్రావెల్ చార్జీలు ఇవ్వాలి.
7. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో సీనియర్ మెట్లను నియమించాలి.
8. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండిరగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి.
9. వాచర్సు సీనియర్ మేట్లకు అదనపు పని దినాలు కల్పించాలి.
10. కూలీలకు పనిముట్లు ఇవ్వాలి.
11. సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలి.
12. పని చూపని దగ్గర నిరుద్యోగ భృతిని చెల్లించాలి.
13. కొలతలతో నిమిత్తం లేకుండా వేతనాలు చెల్లించాలి.
14. చనిపోయిన కూలీలకు 25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలి.

# అహ్మదాబాద్ లో విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం

## AI-171 స్థానంలో AI-159 నెంబర్ విమానం

న్యూ డిల్లీ జూన్ 14 బీఅహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. AI-171 నంబర్‌ను నిలిపివేయాలని నిర్ణయించింది. విమాన ప్రమాద మృతులకు గౌరవార్థంగా ఈ నెంబర్ ను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శనివారం ప్రకటించింది. AI-171 స్థానంలో AI-159 నెంబర్ విమానం అహ్మదాబాద్-లండన్ మధ్య సేవలందించనుందని తెలిపింది.కాగా, గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకరమైన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 270కి పెరిగిందని వైద్యులు తెలిపారు. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళు_న్న విమానం AI 171 గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరిన నిమిషాలకే BJ మెడికల్ హాస్టల్ భవనాన్ని ఢీకొట్టిన సంగతి తెలిసిందే.

# సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే. హైమావతి

**సిద్దిపేట జిల్లాలోని ప్రజలకు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే. హైమావతి తెలిపారు.**

శనివారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఉదయం కలెక్టరేట్ కు రాగా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని వాటిని జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు.



తదనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలవగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి నూతన జిల్లా కలెక్టర్ హైమావతికి పులబోకే అందించారు.

# ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి

**పిసిసి ప్రతినిధుల బృందానికి**

**వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు వినతిపత్రం**

హైదరాబాద్ జూన్ 14 ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు విజ్ఞప్తి చ్జేసారు. ఈ మేరకు శనివారం గాంధీ భవన్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పిసిసి ప్రతినిధుల బృందం ఆయిల్ శీడ్స్కార్పొరేషన్చర్మెన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి వికలాంగుల చర్మెన్ వీరయ్య లను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఒఎఅఅ మానిఫెస్టో హమీ ప్రకారం అప్పటి కాంగ్రెస్స్ ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ , రాజస్థాన్ ఇటీవల తమిళనాడు రాష్ట్రాల్లో అధికారిక గజెట్, బిల్లు చట్టాల ప్రతులను, ఒఎఅఅ మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలను× ఆమెకు అందించడం జరిగింది. ఇటీవల తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి వికలాంగులకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ప్రకటన చేసిన వివరాలు కూడా వవ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా అన్ని వివరాలు అందిస్తూ, రాష్ట్రంలో 21 రకాల 20 లక్షల వికలాంగులు దాదాపు 80 లక్షల కుటుంబ సభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆమెకు వివరించారు. త్వరలో క్యాబినెట్ ఆమోదం, కానీ గజిట్, ఆదేశాలు చట్ట సవరణకి వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘాల నెట్ వర్క్ బివజీఏ వివరించారు. వెంటనే అఓ గారితో చర్చించి అధికారిక ఆదేశాలు ఇచ్చి తెలంగాణలో పంచాయితీ మున్సిపాలిటీ స్థానిక సంస్థల్లో మొత్తం 26000 వికలాంగులకు, ప్రత్యేకంగా మహిళలు 13000 మందికి రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వికలాంగుల వారి కుటుంబాల ఓట్లు దాదాపు 80 లక్షల మద్దతు ఉండాలంటే వెంటనే క్యాబినెట్ ఆమోదం, గవర్నర్ ఆర్డినెన్సు, ఆదేశాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు గారు తో పాటు రాష్ట్ర వికలాంగుల సంఘం నాయకులూ గుత్తికొండ కిరణ్, మల్లికార్జున్, రమేష్ , జోకుశ్రీనూ, గోదా యశోద, నాగరాజు బృందం వారిలో ఉన్నారు.

# వక్ఫ్ ఆస్తులు : ఒక సమా సంఫదను హరించడంలో అవినీతి ఫాత్ర

ముస్లిం సమాజ సంక్షేమం కోసం ఇవ్వబడిన వక్ఫ్ ఆస్తులు చాలా కాలంగా అవినీతి, ఆక్రమణ మరియు రాజకీయ అవకతవకలకు గురవుతున్నాయి. భారతదేశం అంతటా, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక సంక్షేమానికి మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన ఈ భూములలో వేలాది ఎకరాలను చట్టవిరుద్ధంగా బదిలీ చేయడం, దుర్వినియోగం చేయడం లేదా తక్కువ ధరలకు లీజుకు ఇవ్వడం జరిగింది. ఈ సమస్య యొక్క పరిధి దిగ్భ్రాంతికరంగా ఉంది, దక్షిణాన కర్ణాటక నుండి ఉత్తరాన ఢిల్లీ వరకు ప్రాంతాలను విస్తరించింది. వాటికి బాధ్యత వహించే వక్ఫ్  బోర్డులచే రక్షించబడటానికి బదులుగా, రాజకీయ నాయకులు మరియు రియల్ ఎస్టేట్ మాఫియాల సంబంధం ద్వారా ఈ ఆస్తులను క్రమపద్ధతిలో దోచుకున్నారు.

కర్ణాటకలో వక్ఫ్ భూముల దుర్వినియోగం వెల్లడైన నేపథ్యంలో వాగ్ఫ్ బోర్డులలో జరిగిన అవినీతి ఎంత ఉందో స్పష్టంగా తెలుస్తుంది. 2012లో, కర్ణాటక ప్రభుత్వం 27,000 ఎకరాల వక్ఫ్ భూముల అక్రమ కేటాయింపు మరియు దుర్వినియోగాన్ని బయటపెట్టింది. అంచనా వేసిన నష్టం రూ. 2 ట్రిలియన్లు (రూ. 2 లక్షల కోట్లు)గా ఉంది. కర్ణాటక వక్ఫ్ బోర్డు (%ఖఔదీ%) భూమిలో దాదాపు సగం అవినీతి కారణంగా పోయింది, బోర్డు సభ్యులు రాజకీయ నాయకులు మరియు రియల్ ఎస్టేట్ మాఫియాలతో కలిసి పని చేయడం ద్వారా ఈ భూములు కోల్పోయారు. పాఠశాలలు, ఆసుపత్రులు మరియు సమాజ సంక్షేమ సంస్థలను నిర్మించడానికి బదులుగా, ఈ భూములను చట్టవిరుద్ధంగా విక్రయించారు లేదా ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. ఈ కుంభకోణం ఎంత విపరీతంగా ఉన్నప్పటికీ, కోల్పోయిన భూమిని తిరిగి పొందడానికి లేదా బాధ్యులను జవాబుదారీగా ఉంచడానికి పెద్దగా ప్రయత్నం చేయలేదు.అదనంగా, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) ప్రస్తుతం ఢిల్లీ వక్ఫ్ బోర్డు (%ణఔదీ%) మాజీ చైర్మన్ అమనతుల్లా ఖాన్పై అక్రమ ఆస్తులు కూడబెట్టడం, బోర్డులో ముప్పై మందికి పైగా వ్యక్తుల అక్రమ నియామకాలు మరియు వక్ఫ్ ఆస్తుల లీజులో అవకతవకలు వంటి తీవ్రమైన ఆరోపణలపై దర్యాప్తు చేస్తోంది. ఈ కేసును ముఖ్యంగా ఆకట్టుకునే విషయం ఏమిటంటే, ఈ అక్రమాలపై ఫిర్యాదులను ముస్లిం సమాజ సభ్యులే దాఖలు చేశారు, ఇది నిర్వహణలో లోపాల వల్ల ప్రత్యక్షంగా ప్రభావితమైన వారు అనుభవించిన నిరాశ మరియు ద్రోహాన్ని హైలైట్ చేస్తుంది. సమాజ సంపదకు సంరక్షకుడిగా పనిచేయడానికి బదులుగా, ఢిల్లీలోని వక్ఫ్ బోర్డు రాజకీయ మరియు ఆర్థిక లాభాల సాధనంగా మారింది, సంస్థపై నమ్మకాన్ని మరింత దెబ్బతీసింది.

దక్షిణాన, తెలంగాణ వక్ఫ్ బోర్డు అనేక భూ ఆక్రమణ కేసులలో చిక్కుకుంది, ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలోని ఘట్కేసర్ మండలం మరియు మేడిపల్లి మండలంలో. సంవత్సరాలుగా, ఈ ప్రాంతాలలో వక్ఫ్ భూమిలో గణనీయమైన భాగాన్ని ఆక్రమణదారులు స్వాధీనం చేసుకున్నారు, దీనికి బోర్డు నిష్క్రియాత్మకత సహాయపడుతుంది. అనేక సందర్భాల్లో, ఆక్రమణదారులు వక్ఫ్ ఆస్తుల యాజమాన్యాన్ని క్లెయిమ్ చేయడానికి వివిధ కోర్టులలో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు మరియు బోర్డు ఈ కేసులను ట్రాక్ చేయడంలో విఫలమైంది లేదా సకాలంలో అప్పీళ్లు దాఖలు చేయలేదు, దీని వలన మరిన్ని నష్టాలు సంభవించాయి.

పరిస్థితులలో కూడా. వక్ఫ్ బోర్డు అనుకూలంగా తీర్పు ఇచ్చిన కోర్టులు ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ఆసక్తి చూపలేదు, అక్రమ ఆక్రమణ కొనసాగడానికి సమర్థవంతంగా అనుమతి ఇచ్చాయి. అసమర్థత, అవినీతి లేదా రాజకీయ ఒత్తిడి కారణంగా, బోర్డు చర్య తీసుకోవడంలో వైఫల్యం ఫలితంగా రక్షించాల్సిన కమ్యూనిటీ ఆస్తులు నిరంతరం నష్టపోతున్నాయి.

వక్ఫ్ బోర్డులలోని సంక్షోభం వ్యవస్థాగత వైఫల్యం యొక్క పెద్ద నమూనాను ప్రతిబింబిస్తుంది. ఈ సంస్థలు సమాజ సంపదను కాపాడటానికి మరియు ఉపయోగించుకోవడానికి స్థాపించబడ్డాయి. ఈ అవినీతి మరియు నిర్లక్ష్యం చక్రాన్ని విచ్ఛిన్నం చేయాలంటే, తక్షణ సంస్కరణలు అవసరం. వక్ఫ్ బోర్డు కార్యకలాపాలలో ఎక్కువ పారదర్శకత, దుర్వినియోగానికి కారణమైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు మరియు వక్ఫ్ ఆస్తులను ట్రాక్ చేయడానికి మరియు రక్షించడానికి డిజిటల్ ల్యాండ్ లా రిజిస్ట్రీని అమలు చేయడం కీలకమైన దశలు. అదనంగా, లావాదేవీలను పర్యవేక్షించడానికి మరియు ఆక్రమణపై చట్టపరమైన పోరాటాలు శ్రద్ధగా కొనసాగేలా చూసుకోవడానికి స్వతంత్ర పర్యవేక్షణ సంస్థలను ఏర్పాటు చేయాలి. అటువంటి వ్యవస్థాగత మార్పులు లేకుండా, వక్ఫ్ ఆస్తుల దోపిడీ అదుపు లేకుండా కొనసాగుతుంది, మొదట సమాజాన్ని ఉద్ధరించడానికి రూపొందించబడిన వ్యవస్థను మరింత బలహీనపరుస్తుంది. వక్ఫ్ ఆస్తుల భవిష్యత్తు ఈ బోర్డులను దోపిడీకి వాహనాలుగా మారకుండా వాటి ఉద్దేశించిన ప్రయోజనాన్ని నెరవేర్చడానికి సంస్కరించవచ్చా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ అమూల్యమైన సమాజ సంపదలో ఎక్కువ భాగం శాశ్వతంగా కోల్పోయే ముందు చర్య తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

## అన్నీ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి

ఖమ్మం రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలేం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాధపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.  అందుకు అనుగునంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు.  మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అందిస్తున్నామని,ఉద్యోగస్తులు వారి బాకీలు, వారికి 5 డీఏ లు పెండింగ్ ఉన్నాయి వారికి 10 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, అన్ని గత ప్రభుత్వం చేసి పోయిన ఘనతేనని అన్నారు. , అయిన అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, మీనాక్షీ నటరాజన్ వచ్చిన నాటి నుండి కష్టపడే వారికి పదవులు ఇవ్వాలని నిర్ణయించారని, మొన్న ఇచ్చిన మంత్రి పదవులలోనూ అందరికీ అవకాశం ఇచ్చామని,  పదవులు ఊరికే రావు కష్టపడే వారికే వస్తాయని అన్నారు.

మీరు ఏ గ్రామానికి రమ్మంటే ఆగ్రామానికి వస్తానని,  మీరు ఐక్యంగా లేకుంటే మీ మధ్యలో బిఆర్ఎస్ వాళ్ళు గొడవ పెట్టీ వాళ్ళు ఎగేసుకుని పోతారని ముఖ్య కార్తల సమావేశంలో మంత్రి తుమ్మల అన్నారు.

## గచ్చిబౌలి లో పలు పబ్బులపై ఎస్ఓటి దాడులు

హైదరాబాద్ గచ్చిబౌలిలోని పలు పబ్బులపై సైబరాబాద్ ఎస్వోటీ అధికారులు దాడులు నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ టెర్మనల్ మాల్ లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు.  మాదకద్రవ్యాలను పసిగట్టే శునకాలను వినియోగంచారు. ఈ తనిఖీల్లో నలుగురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. డీజే ప్లేయర్ శివ సైతం డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు.

## పాలకోడేరులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పర్యటన
## అనుమతుల్లేని భవంతిని కూల్చేయాలని ఆదేశం

భీమవరం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అర సెంటు స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు.

పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు.

గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేసారని తెలిపారు.

అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

## తాడిపత్రిలో హై టెన్షన్



అనంతపురం తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి కి రావడానికి సిద్ధమైయారు. అయనను అడ్డుకోవడానికి  తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,జెసి అనుచరులు సిద్దమయ్యారు,. ఈ నేపధ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వాలని పెద్దారెడ్డి  రోడ్డు పైనే బైఠాయించారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ ప్రారంభ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న పలువూరు ప్రముఖులు  మంత్రి నారాయణ ఎల్ అండ్ టీ ఛైర్మన్  ఎస్ న్ సుబ్రమణ్యన్,మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ.దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయనకి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

### దమ్ముంటే నిరూపించండి వైసీపీకి లోకేష్ మరో సవాల్

అమరావతి:  తల్లికి వందనం డబ్బులో రూ.2వేలు తన ఖాతాలో పడుతున్నట్లు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని, లేకుంటే చట్టప్రకారం ముందకు వెళతానని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వైసీపీకి సవాల్ విసిరారు. "తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారంపై కఠినమైన చర్యలు ఉంటాయి" అని వైసీపీని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

## గంటలో దర్శనానికి ప్లాన్

తిరుమల, జూన్ 14, తిరుమల  శ్రీవారి దర్శనానికి ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. ప్రతి ఏడాది స్వామి వారిని దర్శించుకునే వారు ఉంటారు. రోజుకు గరిష్టంగా లక్షలాదిమంది.. కనిష్టంగా వేలాది మంది భక్తులు తిరుమల వస్తుంటారు. వారికి దర్శనాలు కల్పించడంతోపాటు నియంత్రించడం టిటిడి కి కష్ట సాధ్యం అవుతుంది. పటిష్టమైన చర్యలు చేపడుతున్న ఎక్కడో చోట లోపాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో క్యూ లైన్లోకి మించి బయటకు భక్తులు వస్తుంటారు. కొన్ని సందర్భాల్లో అయితే గంటలపాటు కాంప్లెక్స్ లలో భక్తులు వేచి ఉండాల్సి ఉంటుంది. ఇటువంటి తరుణంలో వినూత్న ఆలోచన చేసింది తిరుమల తిరుపతి దేవస్థానం. భక్తులు క్యూ లైన్ లలో ఉండగానే స్వామి వారి దర్శన భాగ్యం కల్పించేందుకు నిర్ణయించింది.సాధారణంగా తిరుమల వెళ్లే భక్తులకు స్వామివారి దర్శనానికి కొన్నిసార్లు 12 గంటల సమయం పడుతుంది. ఆ సమయంలో భక్తుల బాధలు వర్ణనాతీతం. టీటీడీ( పరంగా మంచినీరు, మజ్జిగ వంటి సదుపాయాలు అందిస్తోంది. కానీ క్యూలైన్లలో భక్తులు ఉన్నప్పుడు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. అటువంటి సమయంలో స్వామివారి దర్శనానికి వీలుగా ఏర్పాట్లు చేసింది తిరుమల తిరుపతి దేవస్థానం. ఇటీవల చైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందుకు సంబంధించి టీటీడీ ఈవో శ్యామలరావు కార్యాచరణను వేగవంతం చేశారు. ముఖ్యంగా భక్తులు వేచి ఉండే కంపార్ట్మెంట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల మధ్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారుఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కెమెరాలు ద్వారా తిరుమల వచ్చే భక్తుల రద్దీ ని అంచనా వేయనున్నారు టీటీడీ అధికారులు. తద్వారా భక్తులకు దర్శన సమయాన్ని నిర్దిష్టంగా ఇవ్వనున్నారు. ప్రస్తుతం గంటకు ఎంతమంది శ్రీవారిని దర్శించుకుంటున్నారనే సమాచారం టిటిడి వద్ద లేదు. ఆ వివరాలు అందుబాటులోకి వస్తే దళారులు, కొందరు ఉద్యోగుల సహకారంతో ఇష్టారాజ్యంగా క్యూ లైన్లోకి వచ్చే సంస్కృతికి బ్రేక్ పడుతుంది.

జియో సంస్థ ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫేషియల్ రికగ్నిషన్ ను ఉపయోగించి భక్తుల మొక్క చిత్రాలు నమోదు చేస్తుంది. తద్వారా గంటల వ్యవధిలోనే తిరుమల శ్రీవారి దర్శనం పూర్తి చేసుకునే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఇదే విషయాన్ని తాజాగా వెల్లడించారు టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు.

## నేతన్నలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

విజయవాడ, జూన్ 14,వేలాది మంది నేతన్నలకు లబ్దిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచేలా ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే విషయాన్ని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. ఏపీసీవోకు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలు కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు మరియు ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు.బ్లీచింగ్ ఛార్జీలు బండిల్కు రూ.129 నుంచి రూ.148లకు (15%), డైయింగ్ ఛార్జీలు బండిల్కు రూ.362 నుంచి రూ.434లకు (20%) పెంచారు. ఇక బెడ్షీట్ నేత మజూరి రూ.83 నుంచి రూ.100లకు (20%) మరియు టవల్ నేత మజూరి రూ.31 నుంచి రూ.40లకు (30%) పెంచడం జరిగిందని మంత్రి వివరించారు. ఫలితంగా ఒక్కో నేతన్నకు నెలకు అదనంగా రూ.3 వేల ఆదాయం రానున్నదన్నారు.దేశంలోనూ, రాష్ట్రంలోనూ గ్రామీణ ఉపాధిలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపైనే ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారని మంత్రి సవిత గుర్తు చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు చేదోడుగా ఉండేందుకై ఎగ్జిబిషన్లు, విక్రయదారులు, కొనుగోలు దారుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఆధునిక డిజైన్లపై నేతన్నలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు.ఎన్నికల సమయంలో చేనేతలకు 50 సంవత్సరాలకే ఫించను ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతి నెలా రూ.4 వేల చొప్పున దాదాపు 92,274 మంది నేతన్నలకు ఫించను అందజేస్తున్నట్లు తెలిపారు. నేతన్న మగ్గాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. గృహ నిర్మాణ పథకం కింద కూడా నేతన్నలకు రూ.50 వేలు అదనంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

చేనేత, హస్తకళల నూతన డిజైన్ల పోటీలు – మంత్రి సవిత

రాష్ట్రంలోని నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ఆప్కో, లేపాక్షి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 17 నుంచి 30 రోజుల పాటు నూతన డిజైన్లను కళాకారుల నుంచి స్వీకరిస్తున్నామన్నారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని మంత్రి లిపారు.ఆప్కో, లేపాక్షి పనితీరు మరింత మెరుగుపరచడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, విశాఖపట్నం తో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఆప్కో, లేపాక్షిలో జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం, లాభాల బాటలో పయనించేలా చేయడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం అన్నారు.

## ఏపీలో నాలా చట్టం రద్దు..

విజయవాడ, జూన్ 14, ఏపీ రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు రానున్నాయి. నాలా చట్టం రద్దుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దీనిపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ? లోతుగా అన్ని విషయాలను పరిశీలిస్తోంది. తుది ముసాయిదా ప్రతిపాదనల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఆదేశాలు ఇచ్చిందివ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఏపీ అగ్రికల్చర్ ల్యాండ్(కన్వర్షన్ ఆఫ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్) యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు విధివిధానాలు రూపొందించనున్నారు. ఈ మేరకు మంత్రివర్గం ఉపసంఘం ఆదేశాలను జారీచేసింది.వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే దీన్ని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు? మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ప్రకటించారు. ఇదే విషయంతో పాటు రెవెన్యూ శాఖలో తీసుకురావాల్సిన అంశాలపై కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటైంది.ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో మూడోసారి భేటీ అయ్యింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఈ భేటీ జరిగింది. ఇందులో అనగాని సత్యప్రసాద్ తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నాలాను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమేటిక్ గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రులు చెప్పారు. భూ మార్పిడి అత్యంత సులభంగా జరగాలని అభిప్రాయపడ్డారు. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఎలా చేయాలనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి సమావేశంలో అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చించనున్నారు. నిర్ణయించిన విధివిధానాలను మంత్రివర్గం ముందు పెడతామని మంత్రులు చెప్పారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ?. ప్రజలకు ఇబ్బందిగా మారిన నాలాను రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అంతేకాక నాలా ట్యాక్స్ కూడా ఎక్కువగా ఉందని పలు సంఘాల నుండి అభ్యంతరాలు వచ్చాయన్నారు. ఆ ట్యాక్స్ ను కూడా ఎంతమేరకు తగ్గించవచ్చో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వీలైతే ఈ ప్రతిపాదనలను జూన్ 19న జరిగే మంత్రివర్గ సమావేశంలో పెట్టి చర్చిస్తామని తెలిపారు.

# ఖరీఫ్ ప్రణాళికలు రెడీ

ఏలూరు, జూన్ 14, ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఇందుకు అనుగుణంగా గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేశారు.. పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో భూములకు కాలువల ద్వారా ఇప్పటికే నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు. జూలై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, కందులు, వేరుశనగ, ప్రత్తిసాగు చేస్తుండగా... వేరుశనగ, ప్రత్తి సాగు తగ్గుతూ వస్తోందని పేర్కొన్నారు. కందుల సాగుమాత్రం పెరిగిందని? వరి సాగు స్థిరంగా కొనసాగుతోందని అధికారులు చెప్పారు 20 ఏళ్లుగా పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ 14 తుఫాన్లను ఎదుర్కొంది. వీటిలో 5 తుఫాన్లు అక్టోబర్‌లో, 6 తుఫాన్లు నవంబర్‌లో, 3 తుఫాన్లు డిసెంబర్‌లో రాష్ట్రంపై ప్రభావం చూపాయి. అక్టోబర్‌లో వచ్చే తుఫాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాలకు నష్టం కలిగించాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో తుఫాన్ల ప్రభావం తగ్గేలా ఖరీఫ్ సాగు ఉండాలని అధికారులకు సీఎం సూచించారు365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు? అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని ప్రస్తావించారు. అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు.వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు.హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పర్చూరు ఏఎంసీలో ప్రారంభించామని, దీనిపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. హెచ్డీ బర్లీ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కోకో, మామిడి కొనుగోళ్ల వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా కొత్తగా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 సేవలు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూసారాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై తాజా సమాచారం ఉండాలన్నారు. రాష్ట్రంలో గత ఏడాది పంటకాలంలో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ ఏడాది దానిని 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం...

విజయవాడ, జూన్ 14 అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్‌న్యూస్. దశాబ్దాల పోరాటానికి త్వరలో న్యాయం జరగనుంది. కడుపుకట్టుకుని కూడబెట్టుకున్న సొమ్ము.. మళ్లీ తిరిగి ఇచ్చేందుకు సర్వం సిద్ధమవుతోంది. మరి బాధితులకు ఏవిధంగా నష్టపోయిన సొమ్ము అందించనున్నారు. దీనికి ప్రభుత్వ కార్యాచరణ ఎలా ఉండబోతోంది..? తెలుసుకుందాం.ఆస్తుల పునరుద్ధరణ ద్వారా ఊరట లభించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) ద్వారా జప్తు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను బాధితులకు పంపిణీ చేయడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ ఆస్తుల మార్కెట్ విలువ సుమారు రూ. 6 వేల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఈడీ హైదరాబాద్ జోన్ కార్యాలయం, అగ్రి గోల్డ్ గ్రూప్ కంపెనీలు నడిపిన పొంజీ స్కీమ్ బాధితులకు సంబంధించి రూ.611 కోట్ల విలువైన ఆస్తులను పునరుద్ధరించడం ద్వారా మరోసారి విజయాన్ని సాధించింది. అటాచ్‌మెంట్ సమయంలో వీటి విలువ రూ.611 కోట్లు కాగా, ప్రస్తుత మార్కెట్ విలువ రూ.1,000 కోట్లు మించిపోయే అవకాశం ఉందిఈ ఏడాది మే నెలలో ఈడీ, మనీలాండరింగ్ నిరోధక చట్టం (ఖఓఒం) 2002 సెక్షన్ 8(8) కింద ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో అటాచ్ చేసిన స్థిర, చర ఆస్తులను ఆంధ్రప్రదేశ్ సీఐడీకి విడుదల చేసి, ఆస్తులను బాధితులకు తిరిగి అప్పగించే నిమిత్తంగా ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిపాజిటర్ల పరిరక్షణ చట్టం (ంఖఖఆఈఇ), 1999 ప్రకారం పునరుద్ధరించాలని కోరింది. హైదరాబాద్‌లోని మేట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టు, ఈ పిటిషన్‌ను జూన్ 10, 2025న ఆమోదించింది. ఈ మేరకు 397 స్థిర ఆస్తుల పునరుద్ధరణకు మార్గం సుగమం అయింది. వీటిలో 380 ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో, 13 తెలంగాణలో, 4 కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్నాయి. వీటిలో వ్యవసాయ భూములు, నివాస, వాణిజ్య స్థలాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయిఅగ్రి గోల్డ్ గ్రూప్‌పై ఈడీ 2018లో దర్యాప్తు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, అండమాన్ ు నికోబార్ లలో నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసు విచారణకు వచ్చింది. అగ్రి గోల్డ్ కంపెనీలు అసలైన రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పొంజీ స్కీమ్ నడిపి దాదాపు 19 లక్షల ఖాతాదారుల నుంచి రూ.6,380 కోట్లను వసూలు చేశాయి. 130కి పైగా కంపెనీలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి 'ప్లాట్ అడ్వాన్స్' పేరుతో డిపాజిట్లు వసూలు చేశారు. వేలాది కమిషన్ ఏజెంట్లను నియమించి ప్రజలను మోసం చేశారు. ఈ డబ్బులను వారు ప్రజలకు తెలియకుండా పవర్, డైరీ, ఆరోగ్యం, ఎంటర్‌టైన్‌మెంట్, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులు పెట్టారు. ఒప్పందం ప్రకారం డబ్బును వెనక్కి ఇవ్వడంలో విఫలమయ్యారు.ఆస్తుల విలువ: ఈడీ దర్యాప్తులో భాగంగా దాదాపు రూ.4141.2 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను అటాచ్ చేసింది. 2020 డిసెంబర్‌లో అవ్వ వెంకట రామారావు, అవ్వ శేషు నారాయణ రావు, అవ్వ హేమ సుందర వర ప్రసాద్‌ను అరెస్ట్ చేసింది. 2021 ఫిబ్రవరిలో 14 మందిపై ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. 2024 మార్చిలో మరో 22 మందిపై సప్లిమెంటరీ చార్జ్‌షీట్ సమర్పించారు.

అంతకు ముందు 2025 ఫిబ్రవరిలో రూ.3,339 కోట్ల విలువైన ఆస్తులను బాధితులకు పునరుద్ధరించారు (ప్రస్తుత విలువ రూ.6,000 కోట్లు). తాజా పునరుద్ధరణతో కలిపి మొత్తం రూ.3,950 కోట్ల విలువైన ఆస్తులు బాధితులకు తిరిగి అప్పగించబడ్డాయి. వాటి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.7,000 కోట్లకు పైగా ఉంటుంది. ఈ చర్యలు నేరస్థుల వద్ద నుండి దోచుకున్న ఆస్తులను తిరిగి న్యాయబద్ధంగా బాధితులకు అప్పగించడంలో ఈడీ తీసుకున్న ప్రాముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.అగ్రిగోల్డ్ స్కామ్ బాధితులకు ఈడీ ఆస్తుల పంపిణీ ప్రక్రియ ఒక చారిత్రక అడుగుగా నిలుస్తుంది. రూ. 7,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను బాధితులకు అందించే ఈ ప్రక్రియ, దశాబ్దకాలంగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి ఒక సానుకూల మలుపు. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు, ఈడీ, సీఐడీ సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఆశిస్తున్నారు. ఈ కృషి, ఆర్థిక మోసాల బాధితులకు న్యాయం అందించడంలో ఒక ఆదర్శంగా నిలుస్తుంది, అలాగే భవిష్యత్తులో ఇలాంటి స్కామ్‌లను నిరోధించేందుకు కఠిన చర్యల అవసరాన్ని గుర్తు చేస్తుంది.

# బీబీపేట్ గ్రామంలో చిరుత హల్చల్

సంగారెడ్డి కల్హేర్ మండలం బిబిపేట్ గ్రామంలో టెన్షన్ నెలకొంది. మాజీ జడ్పిటిసి గుండు మోహన్ ఇంట్లోకి చిరుత చొరబడింది. ఘటనలతో గ్రామస్తులు ఆందోళనలో వుండిపోయారు. పెద్దపెద్ద శబ్దాలతో పులిని బయటకు పంపే ప్రయత్నాలు చేసారు. గ్రామస్తులు సమాచారం ఇచ్చిన ఘటన స్థలానికి ఫారెస్ట్ అధికారులు చేరుకున్నారు.

# అగ్నివీర్ సైనికుడు మురళీ నాయ్ కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం

ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన అగ్నివీర్ సైనికుడు శ్రీ మురళీ నాయక్ కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించి రూ. 25 లక్షలు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు శనివారం ఉదయం మురళీ నాయక్ తల్లిదండ్రులకి పవన్ కళ్యాణ్ పంపించిన రూ. 25 లక్షల చెక్కును తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కల్లి తండాకు వెళ్ళి అందచేశారు. ఈ కార్యక్రమంలో అహుడ ఛైర్మన్ టి.సి.వరుణ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జనసేన పార్టీ నేతలు పత్తి చంద్రశేఖర్, కాయగూరల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంట్లో వ్యక్తి ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో వ్యక్తిగత పనులు చేసే గంధమల్ల రవి ఆత్మహత్యకు పాల్పడ్డారు. బీర్ల ఐలయ్య సొంత నివాసంలోని మూడో అంతస్తులో రేకుల షెడ్డుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు అతని భార్య స్థానిక పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదులో పేర్కొంది. గత కొంత కాలంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్నారు. నియోజకవర్గానికి వచ్చినప్పుడు మాత్రమే ఈ ఇంటిని వాడుతున్నట్లు తెలుస్తుంది. ఇక గంధమల్ల రవికి భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. అయితే తన భర్త ఇంటి మీద ఆరు లక్షల రూపాయల రుణం తీసుకున్నాడని, నెల నెల చెల్లించాల్సిన ఈఎంఐ కట్టకపోవడంతో బ్యాంక్ వాళ్ళు ఇళ్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. దాంతో రవి వారం రోజులుగా తాగుడుకు బానిసగా మారి . ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొంది. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో పనిచేసే రవి మరణంపై అధికార బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ఎమ్మెల్యే మీద వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంపై.. స్థానిక కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# సచ్చున్నంగా రక్తదానం చేయండి

## దేశాయ్ నెట్వర్క్ అధినేత, టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్
## మెగా రక్తదాన శిబిరం
## స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న యువత



నందవరం(మండలం గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశాయ్ నెట్వర్క్ యూత్ వారి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దేశాయి నెట్వర్క్ అధినేత టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా,అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న, రక్తదానం.మహాదానం అంటూ ఎన్ని ప్రచారాలు చేసినా, స్పందన మాత్రం కొందరిలోనే కనిపిస్తోంది. రక్తదానం చేయాలని ఉన్నా కొన్ని అపోహలు, మనకెందుకులే అన్న భావనతో చాలా మంది రక్తదానం చేసేందుకు ఇష్ట పడడంలేదు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రస్తుతం సేకరిస్తున్న రక్తం ఆపదలో ఉన్నవారికి సరిపోవడంలేదు. విపత్కర పరిస్థితుల్లో మేమున్నామంటూ కొంతమంది రక్తదాతలు ముందుకొచ్చి దానం చేయడంతోపాటు అడపాదడపా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల్లో పాల్గొంటూ అపాయంలో ఉన్నవారిని ఆదుకుంటున్నారు. ఇటువంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, యువకులు చొరవచూపి రక్తదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

18–60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతమైన వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.రక్తదానం చేయడానికి ముందు దాతలు తమ రక్తాన్ని తెలుసుకోవడం,సమీప రక్త బ్యాంక్‌లో నమోదు చేసుకోవడం ముఖ్యం.ఈ రోజు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు, పళ్ళు జ్యూస్ అందజేస్తున్నారు, ఇది దాతలను మరింత ప్రోత్సహిస్తున్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 సమాజంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేస్తోంది."రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి" అనే థీమ్‌తో, ఈ రోజు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి,ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తోంది.రక్తదానం ఒక చిన్న చర్య కాదు.ఇది సమాజంలో సమరస్యాన్ని,జీవన ఆశను నింపే గొప్ప దానం.ఇటువంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, యువకులు చొరవచూపి రక్తదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో మల్లెల(బ్లెండ్ రాజ్ , మండల క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, శివ ,కాసిం, విశ్వనాథ్,సత్తిరెడ్డి,వీరేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు దేశాయ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం



చెన్నూరు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దకాల్వల, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు.డీజే సప్పుళ్ళు, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించారు. వివేక్ మాట్లాడుతూ జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషం. ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేసానని గెలిపించారు. నేను ఎక్కడ కూడా అవకతవకలు అక్రమాలు లేకుండా అభివృద్ధి చేస్తాను. ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చూపించడం జరిగింది. అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివృద్ధి చేస్తాను. ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు. నేను ప్రతి గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నానని అన్నారు.ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది. నేను విద్య పైన దృష్టి పెట్టి సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి. నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

# ఈనెల 19న శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర ఇస్రో

న్యూ ఢిల్లీ జూన్ 14 సాంకేతిక సమస్యతో వాయిదా పడిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక ప్రయోగానికి సంబంధించి కొత్త తేదీని ఇస్రో (మోహీం) తాజాగా ప్రకటించింది. ఈనెల 19న ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు వెల్లడించింది. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగం ద్వారా భారత్, పోలండ్, హంగేరికి చెందిన నలుగురు వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపుతున్నారు. ఈ మిషన్‌కు భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పైలట్‌గా వ్యవహరించబోతున్నారు.అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'యాక్సియమ్' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్–4' మిషన్ లో భాగంగా స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా వీరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. దీంతో ప్రైవేట్ రోదసి యాత్ర ద్వారా ఐఎస్ఎస్‌కు వెళ్లిన తొలి భారత వ్యోమగామిగా శుభాన్షు చరిత్రకెక్కనున్నారు. ఇప్పటికే భారత్‌కు చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. రష్యా సహకారంతో అంతరిక్షయానం చేశారు. రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల (1984) తర్వాత శుభాన్షు ఈ గౌరవాన్ని దక్కించుకోనున్నారు. నాసా సహకారంతో శుక్లా ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. పైలట్‌గా ఈ యాత్రలో పాల్గొనేందుకు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నానని శుక్లా ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.నిజానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 10, జూన్ 11కు వాయిదా పడింది. యాక్సియం–4 మిషన్‌కు సంబంధించిన ఫాల్కన్–9 రాకెట్ లోపంతో ద్రవరూప ఆక్సిజన్ లీకేజ్ కారణంగా జూన్ 11న జరగాల్సిన ఈ ప్రయోగం మళ్లీ వాయిదా వేశారు. లీకేజీకు సంబంధించిన మరమ్మత్తులు పూర్తిచేసేందుకు మరింత సమయం పడుతుందని, రాకెట్ లాంచింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు స్పేస్‌ఎక్స్ తెలిపింది. ఈ క్రమంలో ఇప్పుడు కొత్త తేదీని ప్రకటించింది.

# వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత




మంగళగిరి వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత జగన్ కు సవాల్ విసిరారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ వైసీపీ ఆరోపిస్తున్నట్లు 'తల్లికి వందనం' నిధులు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా, నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయగలరా? అని జగన్ కు సవాల్ విసిరారు.

విద్య విలువ తెలిసిన నాయకుడు నారా లోకేష్ అయితే.. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారు. 67లక్షల 27వేల 164 మందికి తల్లికి వందనం అందజేశాం. దాదాపు 8,745 కోట్లు తల్లికి వందనం కింద డైరెక్టుగా తల్లుల అకౌంట్లలోకి నిధులు జమ అయ్యాయి. తల్లిదండ్రులు, పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ బాబు ల కృషి ఎనలేనిది. తల్లికి వందనం పథకానికి 10వేల 091 కోట్లు వ్యయం చేయనున్నాం. పాఠశాలల అభివృద్ధి కోసం 13వేల 046 కోట్లు వెచ్చించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నాం. ఒక్కరుంటే 13వేలు, ఇద్దరుంటే 26వేలు, ముగ్గురుంటే 36వేలు, నలుగురుంటే 52వేలు, ఐదుగురుంటే 65వేలు అందజేశాం. ఒక కుటుంబంలో ముగ్గురు ఆడబిడ్డలున్నారు, వారికి తల్లికి వందనం అందడంతో పత్రికా ముఖంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 5మంది కి 65వేలు తల్లికి వందనం అందడంతో వారు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ లకు ఫోన్లు చేసి మా బిడ్డలకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో జగన్ "నాచెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ"అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. ఎన్నికలకు ముందు జగన్ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశారు. ఒకరికే ఇచ్చి పరిమితులు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం పరిమితులు పెట్టలేదు, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అమ్మఒడి అందజేసింది. 2022-23లో జగన్ రూ.42లక్షల 61వేల మందికే అమ్మఒడి ఇచ్చారు. మొత్తం రూ.5వేల 500 కోట్లే ఇచ్చారు. వారు 42లక్షల 61 వేల మందికి మాత్రమే ఇచ్చారు. మేం 67లక్షల 27 వేల మందికి ఇచ్చాం. అదనంగా దాదాపు 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం అందజేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరున విద్యార్థులకు కిట్లు కూడా అందజేశాం.ఆ కిట్లల్లో పిల్లలకు కావాల్సిన పుస్తకాలు, బ్యాగులు, టై, డిక్షనరీ అన్నీ కలిపి 2,220 రూపాయలు విలువ చేసే కిట్ అందజేశాం. విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకున్న యువగళం నాయకుడు నారా లోకేష్. మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని సంక్షేమ హాస్టల్స్ లకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. 2014-2019లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారం 2019-24లో అధికారం వెలగబెట్టిన రంగుల రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేశారు. డొక్కా సీతమ్మ పేరున మళ్లీ మధ్యాహ్న భోనం అందజేస్తున్నాం. మెగా డిఎస్సీపై తొలి సంతకం అన్నాం చేసి చూపించాం. 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఇది గిట్టని వైసీపీ నాయకులు 24 కేసులు పెట్టించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు కూడా వైసీపీకి మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో కూటమికి ప్రజలు సంపూర్ణ మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఏ నమ్మకంతో మాకు ఓట్లేశారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. వైసీపీ పాలనలో అనేకమంది సలహాదారులు ఉన్నప్పటికి రాష్ట్రాభివృద్ధికి ఏమీ చేయలేదు. జగన్ శవ రాజకీయాలు చేస్తూ శవాలవద్దకూడా నవ్వే శాడిస్టు జగన్. శవ రాజకీయాలు చేయడం, మహిళలను అవమానించడం జగన్ పేటెంట్. తల్లి, చెల్లిని రోడ్డుపాలు చేశారు. జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మారలేదు. మళ్లీ బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఒక్కో విద్యార్థికి ఇచ్చే తల్లికి వందనం రూ.15 వేలల్లో పాఠశాల అభివృద్ధికి 2 వేలు, విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 13 వేలు వేయడం జరిగింది. లోకేష్ జేబుల్లోకి తల్లికి వందనం డబ్బులు 2వేలు వెళ్లాయని చెబుతున్నారు. 2 వేలు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే మంత్రి, ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేయడానికి సిద్ధమని సవాల్ విసురుతున్నా. నిరూపించలేకపోతే జగన్ పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమా? ప్రజల్ని డైవర్ట్ చేయాలనుకుంటున్నారు. ప్రజలే మిమ్మల్ని డైవర్ట్ చేశారు. జగన్ కు ప్రతిపక్ష హోదా కూడ ఇవ్వలేదంటే ప్రజలకు జగన్ పై ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమౌతోంది. అందరికి ఇబ్బంది పెట్టారు. అనవసరం గా నిందలు వేస్తే సహించేది లేదు. ముక్కు నేలకేసి క్షమాపణ కోరాలి, డైవర్షన్ పాలిటిక్స్ మానాలి. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదు. చెప్పిన విధంగా మాట నిలబెట్టుకున్నాం. కష్టకాలంలోనూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ప్రస్తుతం ఇస్తున్న తల్లికి వందనం భావితరాల విద్యార్థుల మంచి భవిష్యత్తుకు తోడ్పడుతుందని మంత్రి సవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిందితులకు శిక్ష పడేలా చూడాలి

## అధికారులు, సిబ్బందితో ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్




ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ శనివారం ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు మరియు పోలవరం సబ్ డివిజన్ ప్రాంతాలకు చెందిన ఎస్సైలు ఇన్స్పెక్టర్లు అన్ని పోలీస్ స్టేషన్ లలో కోర్టు కానిస్టేబుల్ లతో వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ యొక్క విధి నిర్వహణ చాలా ప్రముఖమైనది, కోర్టు లో విచారణ లో ఉన్న అన్ని కేసులకు సంబంధించి విచారణ విషయాలపై

అధికారులను అడిగి తెలుసుకుని సదరు కేసు లలో సాక్షులను సకాలములో కోర్టు వారి ఎదుట ప్రవేశ హాజరు పరిచి ముద్దాయి లకు శిక్ష విధించేలాగా అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

అధికారులు కేసు నమోదు చేసిన వెంటనే సదరు కేసు లలో దర్యాప్తు ను పూర్తి చేసి ఛార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేసిన తర్వాత ముద్దాయి కి శిక్ష పడుట లో ప్రముఖమైనటు వంటి పాత్ర గురుతరమైనటువంటి బాధ్యత పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్ పై ఉన్నదని అన్నారు. ఏలూరు జిల్లాలో ఎవరైనా నేరస్థుడు నేరం చేయాలంటే వెన్నులో వణుకు పుట్టే విధముగా కోర్టు లో ముద్దాయి లకు శిక్షలు పడే విధముగా కోర్టు కానిస్టేబుల్ విధి నిర్వహణ చేయాలని, ఒక కేసులో ముద్దాయి శిక్ష నుంచి తప్పించు కుంటే అది సమాజానికి చెడు చేస్తుందని అన్నారు.ఉద్యోగ నిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన కోర్టు కానిస్టేబుల్ లకు నగదు మరియు ప్రశంసా పత్రంతో సత్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, డి సి ఆర్ బి ఎస్ఐ రాజా రెడ్డి, జిల్లా కోర్టు మానిటరింగ్ సెల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గ్యాస్ సమస్యతో సతమతం అవుతున్నారా

## ఈ చిట్కాలు పాటించండి.

హైదరాబాద్ జూన్ 14 ;గ్యాస్ ట్రబుల్ సమస్య ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గ్యాస్ అధికంగా ఉత్పత్తి అయ్యేది. ఎందుకంటే వారు శారీరక శ్రమను తగ్గించేవారు కనుక. కానీ ఇప్పుడు అసలు శారీరక శ్రమ ఉండడం లేదు. దీంతో చిన్నారుల్లో సైతం గ్యాస్ ట్రబుల్ సమస్య వస్తోంది. మహిళలు కూడా పెద్ద ఎత్తున గ్యాస్ సమస్యతో సతమతం అవుతున్నారు. దీంతో నలుగురిలో ఉన్నప్పుడూ చాలా ఇబ్బంది పడుతున్నారు. అయితే గ్యాస్ ట్రబుల్ సమస్య తగ్గేందుకు చాలా మంది మెడికల్ స్టోర్‌కు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. కానీ ఆ అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు, గ్యాస్ సమస్య ఇట్టే తగ్గిపోతుంది. అందుకు గాను ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

సోంపు గింజలు..

గ్యాస్ సమస్య ఉన్నవారు భోజనం చేసిన అనంతరం కచ్చితంగా గుప్పెడు మోతాదులో సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. సోంపు గింజల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజలు జీర్ణ వ్యవస్థలో అధికంగా ఉండే గ్యాస్‌ను సులభంగా బయటకు పంపుతాయి. జీర్ణాశయ కండరాలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. సోంపు గింజలను తినలేం అనుకుంటే వాటిని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. అయితే భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఈ నీళ్లను తాగాలి. అదే సోంపు గింజలు అయితే భోజనం చేసిన వెంటనే తినవచ్చు. ఇక అల్లం కూడా జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. భోజనానికి ముందు చిన్న అల్లం ముక్కను తినాలి. లేదా అల్లం రసం సేవించవచ్చు. భోజనం చేసిన తరువాత 30 నిమిషాలకు అయితే అల్లం వేసి మరిగించిన నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ పోతుంది.

వాము..

గ్యాస్ సమస్యను తగ్గించడంలో వాము కూడా బాగానే పనిచేస్తుంది. వాములో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. పురాతన కాలం నుంచి వామును జీర్ణ సమస్యలు తగ్గేందుకు ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదంలో వాముకు ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. అర టీస్పూన్ వాము గింజలను భోజనం చేసిన తరువాత నేరుగా నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. వీలుంటే కాస్త నల్ల ఉప్పుతో కలిపి తినాలి. లేదా వాము గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా చేసినా కూడా గ్యాస్ తగ్గిపోతుంది. జీలకర్ర కూడా గ్యాస్‌ను పూర్తిగా తగ్గిస్తుంది. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో భోజనం చేసిన 30 నిమిషాల అనంతరం తాగుతుండాలి. జీలకర్ర నీళ్లను ఉదయం పరగడుపున లేదా రాత్రి నిద్రకు ముందు కూడా తాగవచ్చు. దీంతో కొవ్వు కరిగి బరువు కూడా తగ్గుతారు.

ఇంగువ..

పెప్పర్‌మింట్‌లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. కనుక ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా జీర్ణాశయ కండరాలు ప్రశాంతంగా మారేలా చేస్తుంది. దీంతో గ్యాస్ సులభంగా బయటకు పోతుంది. భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఒక కప్పు పెప్పర్‌మింట్ టీని సేవిస్తుండాలి. దీని వల్ల జీర్ణాశయంలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. గ్యాస్ తగ్గుతుంది. అలాగే ఆహారంలో ఇంగువను చేర్చుకోవాలి. భోజనం చేసే సమయంలో కూరలపై ఇంగువను చల్లి తింటుంటే గ్యాస్ మాత్రమే కాదు, ఇతర జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే గ్యాస్ సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు.

# నీట్ లో తెలుగోళ్లు దుమ్ము లేపేశారు

న్యూఢిల్లీ, జూన్ 14, (న్యూస్ పల్స్) దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4వ తేదీన నీట్ యూజీ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రాథమిక కీ ని విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించింది. అభ్యర్థులు తమ స్కోర్ కార్డులను ఈమెయిల్ ద్వారా లేదా తమ వ్యక్తిగత లాగిన్ వివరాలతో అప్లికేషన్ నంబర్‌ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని ఎన్‌టీఏ సూచించింది.ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యంద్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు.దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

# కల్పికకు వరుస కేసులు

హైదరాబాద్, జూన్ 14, సినీ నటి కల్పికా గణేశ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇప్పటికే ప్రిజం క్లబ్ వ్యవహారంలో కేసు ఎదుర్కొంటున్న ఆమెపై తాజాగా మరో సైబర్ క్రైమ్ కేసు నమోదైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తనను అసభ్య పదజాలంతో దూషించారని, ఆన్‌లైన్‌లో వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ కీర్తన అనే యువతి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే, కల్పికా గణేశ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తనను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన భాషను ఉపయోగించారని బాధితురాలు కీర్తన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తన గురించి అభ్యంతరకరమైన స్టేటస్‌లు పెట్టడంతో పాటు, ఇన్‌బాక్స్‌కు మెసేజ్‌లు పంపి దారుణంగా మాట్లాడారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులకు సంబంధించి కొన్ని స్క్రీన్‌షాట్లను కూడా కీర్తన పోలీసులకు ఆధారాలుగా సమర్పించారు.బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన అనంతరం నటి కల్పికా గణేశ్ పై కేసు నమోదు చేశారు. ఐటీ చట్టం 2000-2008లోని సెక్షన్ 67, అలాగే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్లు 79, 356 కింద ఈ కేసును నమోదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.కాగా, కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని ప్రిజం పబ్ వివాదంలో కూడా కల్పికా గణేశ్ పేరు వినిపించిన సంగతి తెలిసిందే. ఆ కేసుకు సంబంధించి కూడా ఆమెపై కేసు నమోదై విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు ఈ తాజా సైబర్ వేధింపుల ఆరోపణలతో కల్పిక మరోసారి చిక్కుల్లో పడినట్లయింది. ఈ వరుస ఘటనలతో ఆమె కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# కేటీఆర్ పై కేసు... భగ్గుమంటున్నకేడర్

హైదరాబాద్, జూన్ 14 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మరో కేసు నమోదు అయింది. సీఎంను అసభ్యకరమైన వ్యాఖ్యలతో కించపరిచారనే ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని మండిపడుతున్నారు. కాళేశ్వరం కమిషన్ ముందుకు విచారణకు ఈ నెల 11వ తేదీన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు బీఆర్కే భవన్‌కు వచ్చిన కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరుషపదజాలంతో విమర్శలు చేశారు. కేసీఆర్ వెంట్రుక కూడా ఈ చిల్లరగాళ్లు పీకలేరంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరుస్తూ మాట్లాడటమే కాకుండా వివిధ వర్గాలను రెచ్చగొట్టేలా చేశారని తన ఫిర్యాదులో వెంకట్ పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని వెంకట్ ఫిర్యాదుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో వీడియోలను చూసిన పోలీసులు ఎఫ్ఐఆర్‌ఫైల్ చేశారు. ఈ కేసులో నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. కేసీఆర్ ఫార్ములా?ఈ కార్ రేస్ కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఒకసారి అధికారులు పిలిచి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 10గంటలకు ఏసీబీ ఆఫీస్‌లో విచారించనున్నారు. కేటీఆర్ ఈ కేసులో ం1గా ఉన్నారు. మే నెలలోనే విచారణ జరగాల్సి ఉంది. కానీ అప్పుడు కేటీఆర్ విదేశాల్లో ఉన్నందున విచారణకు రావడానికి వీలుకాదని చెప్పారు. దీంతో ఇప్పుడు మళ్లీ నోటీసులు జారీ చేశారు. ఇలా కేసుల మీద కేసులు పెడుతుండటంపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి. కక్ష సాధింపులకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రశ్నించే గొంతుకలను ఇలా తొక్కిపెట్టాలని చూస్తోందని విమర్శిస్తున్నారు. ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో శ్రేణులపై కేసులు పెట్టి హింసించిన ప్రభుత్వం ఇప్పుడు అగ్రనాయకులను టార్గెట్ చేస్తోందని ఆరోపిస్తున్నారు నేతలు.

# ఎమ్మెల్యే పై స్థానికుల దాడి..

హైదరాబాద్, జూన్ 14, భారీ వర్షాలు కురుస్తున్నాయని నాలా పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు చేదు అనుభవం ఎదురైంది. నాలా వద్దకు వెళ్లిన ఎంఐఎం ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు తిరగబడ్డారు. నాలా సమస్యను పరిష్కరించాలని ముందు కోరిన స్థానికులు, ఆపై నిలదీసి దాడికి పాల్పడ్డారు. యాకుత్‌పుర పరిధిలో నాలా సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని యాకుత్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. వానాకాలం వచ్చినా కూడా నాలా పనులు చేయలేదని ప్రశ్నించారు.ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. ఆయన అనుచరులు స్థానికులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారి మధ్య వాగ్వాదం గొడవకు దారితీసింది. ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు దాడి చేశారు. తమ సమస్య పరిష్కరించాలని కోరితే పట్టించుకోకుండా తమనే దబాయించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను ఓ వ్యక్తి తోయడంతో అది గొడవకు దారి తీసి, ఎమ్మెల్యే వర్గం వర్సెస్ ప్రజలుగా పరస్పరం దాడి చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# నా తండ్రికి ప్రయాణంలోనే ప్రమాదం

## రామ్మోహన నాయుడు ఆవేదన



న్యూఢిల్లీ, జూన్ 14, "నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.

శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

వైరల్ అవుతున్న పైలెట్ మాటలు

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో మరో మృతదేహం లభ్యమైంది. ప్రమాదానికి గల కారణాలను అన్వేషించేందుకు శనివారం ఉదయం శిథిలాలను తొలగిస్తుండగా విమానం తోక భాగంలో ఈ మృతదేహాన్ని గుర్తించారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయానికి సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస సముదాయంపై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానం చాలా వరకు మంటల్లో కాలిపోగా, తోక భాగం మాత్రం ఒక భవనంపై ఇరుక్కుపోయింది. తోక భాగాన్ని తొలగిస్తుండగా లభ్యమైన మృతదేహం విమాన సిబ్బందిలోని ఎయిర్‌హోస్టెస్‌దిగా అధికారులు ధృవీకరించారు. ప్రమాదానికి ముందు విమానం సీనియర్ పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్ చివరి ఐదు సెకన్ల ఆడియో సందేశం ఒకటి వెలుగులోకి వచ్చింది. అందులో ఆయన "మేడే.. మేడే.. మేడే.. నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్" (అపాయం.. అపాయం.. అపాయం.. శక్తి లేదు.. ఒత్తిడి లేదు.. కిందకు పడిపోతున్నాం) అని అత్యంత ఆందోళనకరంగా చెప్పినట్లు రికార్డయింది. ఈ సందేశం అందిన వెంటనే విమానం కూలిపోయినట్లు తెలుస్తోంది.

రామ్మోహననాయుడను తొలగించండి

అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు. పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు. విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

# 16న ఇంటర్ రిజల్ట్స్

హైదరాబాద్, జూన్ 14 లంగాణలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 29వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి ఏకంగా 4.2 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడంతో ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

ఇంటర్ పరీక్షల్లో తప్పిన కొందరు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైతే.. మరికొందరేమో మార్కులను పెంచుకునేందుకు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాశారు. దీంతో ఇంటర్ సప్లిమెంటరీలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఇక ఫలితాలు కూడా త్వరలోనే వెల్లడికానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. ఇంటర్ బోర్డు తాజా ప్రకటన మేరకు జూన్ 16న సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి. సోమవారం (జూన్ 16) మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయించినట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వెల్లడైన తర్వాత అధికారిక వెబ్‌సైట్‌తో పాటు టీవీ9 తెలుగు వెబ్‌సైట్‌లోనూ చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి మే 29 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.2లక్షల విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 892 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్ విద్యార్థులకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించారు. మే 29 నుంచి మొదటి విడత మూల్యాంకనం, మే 31 నుంచి రెండో విడత మూల్యాంకనం.. చేపట్టారు. జోసా కౌన్సెలింగ్, ఈఏపీసెట్, నీట్ వంటి ప్రవేశాలకు ఇంటర్ మార్కులు కీలకం కానుండటంతో విద్యార్థులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. ఫలితాలు చూసిన తర్వాత మార్క్‌షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం మర్చిపోవద్దు. ఒరిజినల్ మార్క్ షీట్ వచ్చే వరకు ఇదే మీకు అన్నింటికీ యూజ్ అవుతుంది. డిగ్రీలో చేరాలన్నా, లేదా ఏదైనా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలన్నా ఇదే ముఖ్యం. అందుకే మార్క్ షీట్‌ను డౌన్‌లోడ్ చేసి పెట్టుకొని ఒకట్రెండు ప్రింట్‌లు కూడా తీసి పెట్టుకోండి. గత ఏప్రిల్‌లో రెగ్యులర్‌గా ఇంటర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. అందులో ఉత్తీర్ణత సాధించలేకపోయిన వాళ్లకు మళ్లీ ఫీజు తీసుకొని మే 22 నుంచి 30 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం ఐదున్నర వరకు రెండు షిఫ్టుల్లో చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి షిఫ్టులో, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఈ పరీక్షలు చేపట్టారు. సప్లిమెంటరీలో కూడా ఉత్తీర్ణత సాధించలేకపోతే ఏం చేయాలి?

సప్లిమెంటరీ ఫలితాల్లో కూడా ఉత్తీర్ణత సాధించలేని వాళ్లు మరో ఏడాది ఎదురు చూడక తప్పదు. బాగా రాశాం అనే నమ్మకం ఉన్న వాళు ఫీజు చెల్లించి రీవాల్యుయేషన్‌కు లేదా రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. రీవాల్యుయేషన్‌కు ఆరు వందల రూపాయలు, రీ కౌటింగ్‌కు వందల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 20 నుంచి జూన్ 25వరకు ఇలా దరఖాస్తు చేసుకోవచ్చు. బిబఎతివ.ఇఃణణ.ణనీల.తిని వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేయవచ్చు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త వేదకను ఏర్పాటు చేసింది. టీఎస్ ఎడ్యుకేషన్ హబ్ పేరుతో కొత్త డిజిటల్ ప్లాట్‌ఫామ్ తీసుకొచ్చింది. ఇక్కడ రిజల్ట్స్, సిలబస్, మోడల్ పేపర్లు ఇలా చాలా అంశాలు అప్‌లోడ్ చేస్తున్నారు. అంటే ఓ విధంగా ఆన్‌లైన్ లెర్నింగ్‌కు ఎంతగానో ఉపయోగపడనుంది. దీన్ని రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్నారు.

# లైడిక్టేటర్ టెస్ట్ చేయించుకుందాం రండి

హైదరాబాద్, జూన్ 14 ఫార్ములా ఈ రేసు కేసులో తనకు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ఈ చిల్లర చేష్టలు, పనికిరాని డ్రామాలతో ప్రతినిత్యం తెలంగాణ ప్రజల గొంతుకై పోరాడుతున్న మమ్మల్ని అడ్డుకోలేరని ఈ దద్దమ్మ సీఎం, ఈ వైఫల్యాల కాంగ్రెస్ సర్కారు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడనన్నారు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని ప్రకటించారు. పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్ లో ఉందిఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి గారి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా అని ప్రశ్నించారు. లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా రేవంత్ రెడ్డి అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు. దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారు అనడానికి కే టీ ఆర్ కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనమని హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కే టీ ఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారన్నారు. మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధించే తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు.

# యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ థీమ్ రికార్డు కోసం యత్నాలు

విశాఖపట్టణం, జూన్ 14 ఈసారి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సాగర తీరంలో గ్రాండ్‌లో సెలబ్రేట్ చేసుకునేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ థీమ్‌తో నిర్వహించే యోగా కోసం ఏర్పాట్లలో అధికారులు తలమునకలై ఉన్నారు. ఇప్పటివరకు యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం 100 రోజుల్లో 700 కార్యక్రమాలు నిర్వహించింది. మెయిన్ కార్యక్రమం మాత్రం 21న వైజాగ్‌లో నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ యోగా డేలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్నారు. దీనితో పాటు దేశవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల?లో కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది కేంద్రం. ఇప్పటివరకు 65 వేల కార్యక్రమాలకు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. శుక్రవారం ఒక్క రోజులోనే 10 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈసారి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని యోచిస్తున్నారు. ఈసారి థీమ్ 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ 'గా ఉంటుంది. జూన్ 21న ఈసారి ప్రధాన కార్యక్రమం విశాఖపట్నంలో జరగనుంది. ఇందులో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దీనికి సంబంధించిన పెద్ద ప్రణాళిక రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలు. ఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఇజ్రాయిల్ మారణహోమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలి

### 19న పాలస్తీనా సంఘీభావ దినాన్ని జయప్రదం చేయండి వామపక్ష పార్టీల డిమాండ్.

గత 20 నెలలుగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతున్నది. మారణహోమాన్ని సృష్టిస్తూ యుద్ధానికి పూనుకున్నది. ఇప్పటికే దాదాపు 50వేల మంది మరణించారు. మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మహిళలు, పిల్లలు మరియు శరణార్థుల ఆశ్రయాలను లక్ష్యంగా చేసుకుని వేలాదిమందిని పొట్టన పెట్టుకుంటున్నది. కనీసం ఆహారాన్ని అందించడానికి కూడా ఆటంకాలు కల్పిస్తున్నది. ఐక్యరాజ్య సమితితో పాటు, ప్రపంచవ్యాపితంగా ఈ దుశ్చర్యను వ్యతిరేకిస్తున్నా, అమెరికా దాని కొన్ని మిత్రదేశాల మద్ధతుతో ఇది కొనసాగిస్తున్నది. దీంతోపాటు ఇటీవల ఇరాన్‌పై కూడా యుద్ధాన్ని ప్రకటించి భీభత్సం సృష్టిస్తున్నది. అంతర్జాతీయ చట్టం, మానవహక్కులు కాలరాస్తున్నది.

ఈ దురహంకార మారణహోమ యుద్ధాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని, ఇజ్రాయిల్‌తో అన్ని సైనిక మరియు భద్రతా సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలభారత వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపు మేరకు వామపక్ష పార్టీలు, ప్రపంచశాంతిని కోరుకునే ప్రజాస్వామ్య,లౌకిక శక్తుల పిలుపు మేరకు దేశవ్యాపితంగా ఈ నెల 19న రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని వామపక్ష పార్టీల రాష్ట్ర సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలియజేయాలని సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది.

## రాజస్థాన్ లో 498 ఏ టీకేఫ్

జైపూర్, జూన్ 14 (న్యూస్ పల్స్) భార్య తనపై పెట్టిన కేసులకు నిరసనగా అత్తారింటి ముందు టీకొట్టు పెట్టి చేతులకు బేడీలు వేసుకొని ఓ భర్త టీ అమ్ముతున్న ఘటన రాజస్థాన్‌లోని అంటా జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన కృష్ణ కుమార్ ధాకడ్ అనే వ్యక్తికి మీనాక్షి మాలవ్ అనే యువతితో 2018లో వివాహం జరిగింది. పెళ్లైన కొన్ని రోజులకు ఈ దంపతులు తేనెటీగల పెంపకం వ్యాపారాన్ని స్టార్ట్ చేశారు. ఈ వ్యాపారంతో వీరు చుట్టుపక్కన ఉన్న మహిళలకు కూడా ఉపాధి కల్పించారు. దీంతో వీరికి మంచి గుర్తింపు వచ్చింది. అయితే కొన్ని రోజుల తర్వాత తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి పుట్టింటికి వెళ్లిపోయిందని కృష్ణ కుమార్ తెలిపారు. అయితే ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య కొన్ని నెలల తర్వాత తన తీవ్ర ఆరోపణలు చేస్తూ వరకట్న వేధింపుల సెక్షన్ 498ఏ, సెక్షన్ 125 కింద కేసులు పెట్టిందని కృష్ణ కుమార్ తెలిపాడు. ఒక తప్పుడు కేసు వల్ల తన జీవితమంతా నాశనమైందని.. మూడేళ్లుగా తాను న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగట్లేదని భావోద్వేగానికి గురయ్యాడు. ఇక తనకు అన్యాయం చేసిన భార్యకు తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నాడు. భార్య తనపై పెట్టిన కేసుకు నిరసనగా అత్తారింటి ముందు ఓ టీ కొట్టును ప్రారంభించాడు. అయితే, ఆ టీకొట్టుకు కృష్ణకుమార్ వినూత్నమైన పేరు పెట్టాడు. అదే భార్య తనపై పెట్టిన వరకట్న వేధింపుల సెక్షన్ 498 ం కేఫ్ పేరుతో టీకొట్టును ప్రారంభించాడు. భార్య పెట్టిన కేసులో మూడేళ్ల పాటు తాను అనుభవించిన బాధను తెలియజేసేలా చేతులకు బేడీలు వేసుకొని టీ అమ్మడం స్టార్ట్ చేశాడు. అంతే కాకుండా టీ షాప్‌లో కొన్న బ్యానర్స్ కూడా ఏర్పాటు చేశాడు. తనకు న్యాయం జరిగే వరకు ఈ టీ మరుగుతూనే ఉంటుందని, 125 కింద ఎంత ఖర్చు ఇవ్వాల్సి వస్తుందో చాయ్ తాగుతూ చర్చించుకుందా రండి అంటూ ఉన్న నినాదాలతో కొన్ని బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేశాడు. చట్టాన్ని దుర్వినియోగం చేసి తనను తప్పుడు కేసులో ఇరికించిన ప్రాంతంలో టీ అమ్ముతూ నిష్పక్షపాతంగా ఈ న్యాయపోరాటం చేయాలని తాను నిర్ణయించుకున్నట్టు కృష్ణ కుమార్ తెలిపాడు. ఇదిలా ఉండగా ఆయన భార్య మాత్రం అతనిపై తీవ్ర ఆరోపణలు చేసింది. తన భర్త భూమి కొనుగోలు చేసేందుకు తన తండ్రిని డబ్బు అడిగాడని.. దానికి తన తండ్రి నిరాకరించడంతో తనను వేధింపులకు గురిచేశాడని ఆమె ఆరోపించింది. అందుకే తాను తన పెట్టింటికి వెళ్లిపోయినట్టు చెప్పుకొచ్చింది. తాను కృష్ణకుమార్ నుంచి విడాకులు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని.. కానీ దానికి ముందు భర్త తన తండ్రి నుంచి ఇదువరకు తీసుకున్న అప్పులన్నీ తిరిగి ఇవ్వాలని ఆమె తెలిపింది. మరోవైపు భార్య పెట్టిన సెక్షన్ల పేరుతో కృష్ణకుమార్ ప్రారంభించిన '498ఏ టీ కేఫ్' ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇతని కథ విన్న నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.

## డా॥ పి.సి.రాయులు ఆధ్వర్యంలో ఘనంగా కుమార మంగళం బిర్లా జన్మదిన వేడుకలు.

తిరుపతి పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా 58వ జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (5) ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా॥ పి.సి.రాయులు అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి , తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా కేక్ కట్చేసి, అనంతరం 1000 మంది స్థానిక పేద ప్రజలకు ఈ సందర్భంగా అన్నదాన వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) చైర్మన్ డా? పి.సి.రాయులు మాట్లాడుతూ పద్మ భూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లాజి 28 సంవత్సరాల వయసులోనే ఆదిత్య బిర్లా గ్రూప్ బాధ్యతల స్వీకరించి నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి అనేక రంగాలలో దాదాపు ప్రత్యక్షం గా 2 లక్షల మంది ఉద్యోగులు వారి సంస్థల్లో పనిచేస్తున్నారని పరోక్షంగా లక్షలాది మంది ఉపాధి పనిచేస్తున్నారని అన్నారు. వారి పూర్వీకులు కూడా దేశ సేవ చేశారని, వారు , వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆ దేవదేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని, తెలిపారు. 2025 సంవత్సరానికి గాను ది గ్లోబల్ లీడర్ షిప్ అవార్డు పొందారని తెలియజేసారు. అలాగే గత 20 సంవత్సరములుగా కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రి) ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నామని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి అలాగే పేద మహిళలకు అన్ని రకాల వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలియజేస్తూ, కోవిడ్ సమయంలో కూడా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ద్వారా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, తెలంగాణ గవర్నర్ గారి ద్వారా కూడా అవార్డులు కూడా పొందామని తెలియజేస్తూ ఈ ట్రస్టు ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిటిడి బోర్డు మెంబర్ జి.భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డా॥ పి.సి.రాయులు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని వారి సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా గారు వ్యాపార రంగంలో విస్తరించినప్పటికీ సేవా కార్యక్రమాలు కూడా చేస్తుండడం గొప్ప విషయమని వారి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మభూషణ్ డాక్టర్ కుమార మంగళం బిర్లా ప్రపంచవ్యాప్తంగా ఆదిత్య బిర్లా గ్రూపును విస్తరింపజేసి లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని తెలియజేస్తూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, డా? పి.సి.రాయులు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు, ట్రస్టు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌టీఆర్ భవన్‌లో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ విలేకరుల సమావేశం వివరాలు




ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాట్కై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యకర్తలలో పండుగ వాతావరణం కనిపిస్తున్నది. అలాగే ప్రజలందరిలో పండగ వాతావరణంలో సంతోషంగా ఉన్నారు. కానీ వైఎస్ఆర్‌సీపీ ఇది భరించలేక రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో అవాస్తవాలు మాట్లాడుతూ నిందలు వేస్తున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చాక సూపర్‌సిక్స్ పథకాలు, హామీ ఇచ్చిన ఇతర పథకాలు అన్నింటినీ అమలు చేస్తామని చెబితే వైసీపీ నాయకులు అది సాధ్యం కాదని హేళన చేశారు.

ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి చేతలలో చూపిస్తుంటే.. ఇది ఎలా సాధ్యం? మాకు సాధ్యం కాలేదు. వీరికి ఎలా సాధ్యమైందని ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. పథకాల అమలు జరుగుతుండటం కంటికి కనిపిస్తున్నా.. ఎన్‌డిఏ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని, సూపర్‌సిక్స్ ఏమీ అమలు కాలేదని, ఈ సంవత్సరంలో ఏ పనీ చేయలేదని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. గతంలో మీరు చేయలేని పెన్షన్‌పెంపును చంద్రబాబు గారు పెంచి ఒకేరోజు పంచిన సత్తా ఉన్న ప్రభుత్వం ఎన్‌డీఏ ప్రభుత్వం. వైసీపీ ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థను పెట్టుకుని పెన్షన్‌లను ఇంటింటికీ వారంలో కూడా పంచలేకపోయారు. కానీ ఎన్‌డీఏ ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ లేకపోయినా ఒక్కరోజులో ఇంటింటికీ పంచడం జరిగింది. అధికారంలోకి వచ్చాక భూ హక్కు చట్టం రద్దు చేస్తామని చెప్పిన మాట ప్రకారం ఆ చట్టాన్ని రద్దు చేయడం జరిగింది. డీఎస్సీపైనా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అన్నా క్యాంటీన్‌ల ఏర్పాటు చేయడం జరిగింది. జీతాలను కరెక్టు టైంలో ఇస్తున్నాం. వైసీపీ నాయకులకు ఇవ్వన్నీ ఎందుకు కనడబడటం లేదు?

ఉచిత గ్యాస్ పథకం మొదలై చాలా రోజులైంది. మహిళలకు ఉచిత బస్సు పథకంను ఆగస్టు 15 తేది నుంచి అమలు చేయనున్నాం. గురువారం నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం. రైతుల ఖాతాలలో కేంద్రం డబ్బులు వేసిన రోజే రాష్ట్ర ప్రభుత్వం కూడా వేయనున్నాం. ప్రతి నెలా జాబ్ మేళాను నిర్వహిస్తున్నాము. ఒక్క ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 500 మందికి ఉద్యోగాలను ఇవ్వడం జరిగింది. ఎందుకు ఇవి వైసీపీకి కనబడటం లేదు? ప్రజలు వైసీపీ నాయకులను ఛీకొడుతున్నారు. చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు, ముఖ్యంగా నారా లోకేష్ గారికి తల్లికి వందనం పథకం అమలు చేసినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. చంద్రబాబు గారు ఇచ్చిన తల్లికివందనం హామీకి నారా లోకేష్ గారు ప్రాణం పోసి అమలు చేస్తున్నారు. ఎన్నికలలో వైసీపీ అమ్మవడి పథకం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా ఇస్తామని చెప్పారు. పులివెందుల ఎన్నికల ప్రచారంలో భారతి రెడ్డి ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మవడి ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒకరికే అది కూడా ఇన్‌స్టాల్‌మెంట్‌లో ఇచ్చారు. కేవలం రూ.5 వేల కోట్లు, 40 లక్షల మంది విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం అమ్మవడి ద్వారా ఇచ్చారు. కానీ ఎన్‌డిఏ ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమలు చేస్తున్నాం. నారా లోకేష్ గారు రాష్ట్రంలో ఉన్న పిల్లలు ఎవరూ పనికి పోకూడదని చదువుకుని వృద్ధిలోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూ.10 వేల కోట్లు తల్లికివందనం పథకం కింద ఖర్చు చేస్తున్నాం.

ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే ఎవరిని బడికి పంపాలా? అనే ఆందోళన తల్లికి వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉండేది. కానీ ఎన్‌డిఏ ప్రభుత్వంలో తల్లికి ఈ ఆందోళన లేదు. రూ.2 వేల రూపాయలను స్కూల్ మెయింటనెన్స్, టాయిలెట్స్ కొరకు, కలెక్టర్‌లకు ఆ నిధులను ఇవ్వడం జరుగుతుంది. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా రూ.15 వేలలో రూ.2 వేలను తగ్గించి ఇచ్చారు. కానీ వారు ఎటువంటి స్కూల్ మెయింటనెన్స్‌కు ఈ నిధులను ఖర్చు చేయలేదు. కలెక్టర్‌లకు ఇస్తున్న ఈ రూ.2 వేల నిధులపై వైసీపీ వారు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. గతంలో జగన్‌మోహన్‌రెడ్డి రూ.2 వేలను తను తీసుకున్నారా? లోకేష్ గారు వైసీపీ వారికి 24 గంటల సమయం ఇచ్చారు. ఈ సమయంలోపు వారు చేసిన ఆరోపణలను నిరూపించాలి. లేదా వారు పెట్టిన పోస్ట్‌ను తొలగించాలి. లేదంటే వారిపై కఠిన నిర్ణయం తీసుకుంటామని లోకేష్ గారు చెప్పడం జరిగింది. ఆ పోస్ట్‌ను తీసి క్షమాపణ చెప్పకపోతే వైసీపీ వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం. బురద చల్లాలని చూస్తున్న వైసీపీ నాయకులకు ప్రజలే సమాధానం చెబుతున్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి, గ్రామాల నుంచి మహిళలే మాకు తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు మా అకౌంట్‌లో పడ్డాయని వీడియోలు తీసి పంపిస్తున్నా వైసీపీ వారికి బుద్ధి రావడం లేదు. వైసీపీపై నమ్మకం లేకనే ప్రజలు ప్రతిపక్షం హోదా కూడా ఇవ్వలేదు.

జగన్ మోహన్ రెడ్డి తెనాలికి వెళ్లి ఏమి సందేశం ఇచ్చారు? మా ప్రభుత్వం వస్తే మీరు గంజాయి అమ్ముకోవచ్చని చెప్పడానికే వెళ్లినట్లుగా ఉన్నది. వైసీపీ ప్రభుత్వంలో 'సే నో టు డ్రగ్స్' అని ఎప్పుడూ అనలేదు. వైసీపీ వారు వెన్నుపోటు అని మాట్లాడుతున్నారు. ఎవరు వెన్నుపోటు పొడిచారు? అసెంబ్లీ సాక్షిగా అమరావతిలో ఇల్లు కట్టుకున్నానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మూడు రాజధానులు అని వెన్నుపోటు పొడిచింది ఎవరు? వైఎస్. వివేకానందరెడ్డి హత్యను మొదట గుండెపోటుగా చిత్రీకరించి ఎవరు సునీత గారిని వెన్నుపోటు పొడిచారు? అన్నకు అండగా నిలిచి ప్రజలలో తిరిగిన షర్మిలను ఎవరు వెన్నుపోటు పొడిచారు? విజయమ్మ గారిని ప్రజలలో ప్రచారం చేయించి రాజకీయంగా వాడుకుని రాజీనామా చేయించి బయటకు పంపి ఎవరు వెన్నుపోటు పొడిచారు? ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాయలసీమ వారిని మోసం చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరు?

చంద్రబాబు గారు మనమందరం ఒక్కటేనని రాష్ట్రం మొత్తాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తున్నారు. విజయవాడలో వరదలు వస్తే అందరం కలిసి చందాలు వేసుకుని సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వానికి సహకరించడం జరిగింది. ఏపీకి గాడ్‌ఫాదర్ చంద్రబాబు గారు అయితే, గేమ్ చేంజర్ పవన్ కళ్యాణ్ గారు, అందరినీ కంట్రోల్‌లో పెడుతున్న రింగ్ మాస్టర్ నారా లోకేషన్న అందరికీ తల్లికి వందనం అమలు చేసినందుకు మహిళలు ధన్యవాదాలు చెబుతున్నారు. ఎన్‌డీఏ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ. అలాంటి రాష్ట్రాన్ని వైసీపీ హయాంలో అప్పుల రాష్ట్రంగా మార్చారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చాక అటు సంక్షేమ పథకాల అమలులో, ఇటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. పరిశ్రమలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఆగిపోయిన ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు తీసుకొస్తూ ముందుకెళ్తున్నాం. ఈ అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలు ఊరుకోరు. తల్లికివందనం పథకాన్ని అమలు చేసినందుకు చంద్రబాబు గారికి, పవన్ కళ్యాణ్ గారికి, నారా లోకేష్ గారికి మరొకసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## ఇంటింటికి తొలి అడుగు.. విజయవంతం చేయాలి

విజయవాడ, జూన్ 14 నెల 23 నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ 'తొలి అడుగు' విజయయాత్ర జరపాలని టీడీపీ నేతలకు ఎమ్మెల్యేలకు, ఎంపీలకు సూచించారు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. పార్టీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయాలని..పార్టీ కోసం పని చేసేవారికి వాటిలో చోటు కల్పించాలని ఆయన నాయకులను ఆదేశించారు. తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తివ్యక్తం అవుతోందని,వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామనీ ఆయన తెలిపారు. ఒకే నెలలో రెండు సూపర్ - 6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నామని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

ఈ సమావేశంలో చంద్రబాబు పార్టీ నేతలకు సూచించిన అంశాలు ఇవే :

1) 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఈ నెల 23 నుంచి నెల రోజుల పాటు కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు వివరించాలి.

2) ఈ కార్యక్రమంలో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ విజయయాత్రలో పాల్గొనాలి. ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలి.

3) మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతోపాటు దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ఏడాదిలో టీడీపీ సాధించిన విజయాలు తట్టుకోలేకనే ప్రత్యర్థులు మహిళలను అవమానించడంతో పాటు దాడులకు దిగుతున్నారు.

4) మహానాడు విజయవంతమైందని సేద తీరొద్దు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడేవారికి అవకాశం కల్పించాలి. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని కమిటీల్లో స్థానం కల్పించాలి.

5) కుటుంబ సాధికార సారథిలో ఉంటేనే ఎవరికైనా పదవులు వస్తాయి. కార్యకర్తలు ఎప్పుడూ డైనమిక్‌గా ఉండాలి.

6) జులై నుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. ఎమ్మెల్యేలు కూడా ప్రతి రోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి. ప్రజలతో నిత్యం కలుపుగోలు తనంతో మెలగాలి.

7) రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహిస్తున్నాం.

8) అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడు రోజులు పాల్గొంటే సర్టిఫికేట్ ఇస్తాం. యోగా జీవితంలో భాగం కావాలి. హెల్తీ, వెల్దీ, హ్యాపీ సమాజంగా మారడానికే దీనికి శ్రీకారం చుట్టాం. ఇది మనందరి కార్యక్రమం. ఏపీని ప్రపంచ పటంలో పెట్టేందుకు చేపట్టిన ఉద్యమం.

9) శనివారం లక్ష చోట్ల యోగా డే సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే యోగా లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం.

10) ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశాం. చెప్పిన మాట ప్రకారం ఎంతమంది ఉన్నా పథకం వర్తింపజేస్తామని చెప్పి ఇచ్చాం. ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో నిర్వహించాల్సిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అహ్మదాబాద్‌లో విమానం కూలడంతో రద్దు చేశాం. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్-6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది.

11) ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ముఖ్య పథకాలన్నీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం. విచ్చలవిడి అప్పులతో గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లు తల్లికి వందనం పథకాలు విడుదల చేశాం. తల్లుల అకౌంట్లో రూ.13 వేలు, పాఠశాలల అభివృద్ధికి రూ.2 వేలు కేటాయిస్తున్నాం. పాఠశాలలు తెరిచేలోపే పథకం అమలు చేస్తామని చెప్పి చేశాం.

12) ఒక బిడ్డ ఉన్న తల్లులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలు ఉన్న తల్లులు 14,55,322 మంది, ముగ్గురు బిడ్డలు ఉన్న తల్లులు 2,10,684 మంది, నలుగురు బిడ్డలు ఉన్న తల్లుల 20,053 మంది ఉన్నారు. గత ప్రభుత్వం 42 లక్షల మందికే పథకాన్ని అమలు చేసింది. ఆ ప్రభుత్వం కంటే మన ప్రభుత్వం 25 లక్షల మందికి అదనంగా ఇస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు, మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747 కోట్లు. వాళ్ల కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం.తల్లికి వందనం పథకం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని వేల కోట్లు ఒక పథకానికిక ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. నలుగురు పిల్లలు ఉంటే రూ.13 వేల చొప్పున రూ.52 వేలు వారి అకౌంట్లోకి వెళ్తున్నాయి. అయినా బుద్ధి, జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు కూడా మార్చకుండా మెరుగ్గా ఇస్తున్నాం.

13) ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

14) ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు సరఫరా చేశాం. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఈనెల 20వ తేదీన పథకాన్ని ప్రారంభిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

## క్రైస్తవుల భారీ ర్యాలీ

సికింద్రాబాద్ హైదరాబాద్ ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ ఆద్వర్యంలో క్రీస్తు రెండవ రాకపై ప్రజలలో అవగాహణ కల్పించడం కోసం సికింద్రాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండిపెండెంట్ చర్చిస్ యూనియన్ చీఫ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ విల్సన్ సింహం హాజరై రిబ్బన్ కట్ చేయగా, గౌరవ అతిథులుగా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, సీఎస్ఐ మెదక్ డయోసీస్ వైస్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ బీ విన్సెంట్ జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ సందర్భంగా ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ అద్యక్షుడు సెల్విన్ రాజ్ మాట్లాడుతూ యేసు రెండవ రాకను గురించి ముఖ్యంగా క్రైస్తవులు తెలుసుకోవలసిన అవసరమెతైనా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ రెండవ శనివారం ఈ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ర్యాలీ వెస్లీ కళాశాల నుండి ప్రకాష్ నగర్ పెండర్ గాస్ట్ రోడ్డు చివరి వరకు వెళ్లి తిరిగి రావడం జరిగిందని, ర్యాలీలో బిషప్ తోపాటు పలువురు క్రైస్తవ ప్రముఖులు, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారని వెల్లడించారు..

## ప్రజల మనసు చొరగొన్నవాళ్ళకే అవకాశం –కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నేతలు

హైదరాబాద్ ప్రజల మనసు చొరగొన్నవాళ్ళకే రాబోవు బల్దియా ఎన్నికలలో అవకాశం కల్పిస్తామని ఖైరతాబాద్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నేతలు పేర్కొన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 లో ని లేక్ వ్యూ బంజారా లో ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, కార్పొరేటర్లు విజయ రెడ్డి, సంగీత హాజరై మాట్లాడారు. త్వరలో రానున్న బల్దిగా ఎన్నికలకు ప్రతి కార్యకర్త సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బల్దియా ఎన్నికలలో వందకు పైగా సీట్లను గెలుచుకొని జిహెచ్ఎంసి లో కాంగ్రెస్ సత్తా చాటుదామని అన్నారు. సిఫార్సులేఖలు, ఇతర పద్ధతులలో కార్పొరేటర్ సీట్లు కేటాయించడం అని కేవలం స్థానిక ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే కార్యకర్తలకు అవకాశం ఇస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎలాంటి విభేదాలు లేవని చిన్న చిన్న సమస్యలు ఉంటే సరి చేసుకుంటూ ముందుకు సాగుతామని రోహిన్ రెడ్డి అన్నారు. దానంకు మంత్రి పదవిపై ప్రశ్నించగా తప్పనిసరిగా మంత్రి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం చూసుకుంటుందని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని ప్రతి డివిజన్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని అన్నారు.

## ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రచ్చ రచ్చ

ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి,దానం నాగేందర్ వర్గీయుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బంజారా హిల్స్ లోని లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి,మేయర్ గద్వాల విజయలక్ష్మి,కార్పొరేటర్లు సంగీత తదితరులు హాజరయ్యారు.10 గంటలకు ప్రారంభమైన సమావేశానికి గంటన్నర ఆలస్యంగా వచ్చిన ఖైరతాబాద్ కార్పొరేటర్ తన వర్గీయుల తో మాట్లాడిస్తుండగా ఎమ్మెల్యే దానం నాగేందర్ అడ్డు తగిలి అవకాశం ఇచ్చామని ఎక్కువ చేస్తున్నారా మైక్ ఇచ్చేయాలంటూ ఆదేశించారు.మైక్ మీకు ఇవ్వవలసిన అవసరం లేదు తమ వాళ్ళు మాట్లాడతారంటూ విజయ రెడ్డికి సమాధానం చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. దానం విజయా రెడ్డి వర్గీయులు ఒకరిని ఒకరు నెట్టుకున్నారు.దీంతో రోహిన్ రెడ్డి కలగజేసుకొని ఇరు వర్గీయులను శాంతింప చేశారు.

## తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుంది మండిపడ్డ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి జూన్ 14 తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుందని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పాఠశాలలు తెరచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లికివందనం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ. 10 వేల కోట్ల లబ్ది ఓ రికార్డు అని అన్నారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైసిపిలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటి దాకా వైసిపి సైకోలు మహిళలను కించపరిచారని, ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండడం చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగులు, బొమ్మల పిచ్చితో గత పాలకులు విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే..

## ప్రజల్ని మోసం చేసినవారిని వదిలిపెట్టేది లేదు : ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్



హైదరాబాద్ జూన్ 14 తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమేనని ప్రజల్ని మోసం చేసినవారిని వదిలి పెట్టేది లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ హెచ్చరించారు.శనివారం పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తయినట్టు ఇటీవల పత్రికల ద్వారా వార్తలు వచ్చాయి. కమిషన్ కాలపరిమితి పొడిగింపుల అనంతరం తుది విచారణ పూర్తయిందని, నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందించబోతున్నట్టు ప్రకటించారు. ఈ తుది విచారణలో పాల్గొన్న వారంతా “క్యాబినెట్ నిర్ణయమే” అంటుండటం గమనార్హం. సాంకేతిక విషయాలు తమకు తెలియవని, నిపుణుల సూచనల ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా క్యాబినెట్ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం ఆధారంగా జరిగిందన్న వాదన వల్ల తప్పిదానికి బాధ్యత ఎవరిదన్నది ప్రజలకు స్పష్టంగా తెలియకుండానే మిగిలిపోతోంది.మధ్య మధ్యలో సిడబ్ల్యూసీ పేరు ఎత్తుతూ తప్పించుకోవడానికి కబుర్లు చెప్పినట్టు కనిపిస్తోందన్నారు. చేసిన తప్పును అంగీకరించి ప్రజల ముందు బహిరంగంగా నివేదించి ఉంటే నైతికత కలిగిన నాయుకత్వంగా గుర్తింపు పొందేది. కానీ “అనారోగ్యం” అనే కారణంతో బహిరంగ విచారణకు రావడం మానుకుంటూ, ఏకాంతంగా మాట్లాడతాను అని చెప్పిన తీరు ప్రజల్లో అనుమానాలకే దారి తీస్తోంది. ఈ దశలో అసలు ఎవరు ఏం చెప్పాలనుకుంటున్నారు? ఏమి దాచాలనుకుంటున్నారు?కాళేశ్వరం పనులు ప్రారంభమైనప్పటి నుంచే సిఏజి వార్షిక నివేదికల ద్వారా ఈ ప్రాజెక్టు ఫీజబుల్ కాదని, వ్యయప్రయోజన సంబంధం లేదు అని అన్నారు. కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారని స్పష్టంగా పేర్కొంటూ వచ్చింది. అయినా ప్రభుత్వం చెల్లింపులు కొనసాగించడమే కాక, అక్రమాలకు ఆస్కారం కలిగింది. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (ఖంఅ) కూడా ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టులో జరిగిన తప్పులను, అవకతవకలను ఎత్తిచూపింది. అయినా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి కూడా చర్యలు తీసుకోవడం గానీ, లోపాలు సరిచూడడం గానీ జరగలేదు.ప్రతిదానికీ “క్యాబినెట్ నిర్ణయం” అన్నదే నడుస్తోంది. అంటే మేము ఒక్కరే దోచుకోలేదు, క్యాబినెట్ మొత్తమే దోచుకుందన్న అర్థమా? కాళేశ్వరం కాలువలు కొట్టుకుపోయినట్టు వార్తలు నిజమా కాదా? కాలువలు కుంగిపోయిన మాట వాస్తవమా కాదా? బ్యారేజ్‌కి బీటలు పడటం జరిగిందే కదా? అని ప్రబాకర్ ప్రశ్నించారు.ఇవన్నీ దేశం మొత్తానికి తెలిసిన విషయాలే. దీని గురించి ముఖ్యమంత్రి నోరు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది.తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే. కాంగ్రెస్ ప్రభుత్వం తమ్మిడి హట్టికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించింది. అనంతరం వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం టెండర్లను మార్చకుండా అదే సంస్థలకు మేడిగడ్డ అప్పగించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ఇప్పటికీ వివరణ రావాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో లేదా ఏ రాష్ట్రంలో అయినా ఇన్నిసార్లు అంచనాలు పెరిగిన ప్రాజెక్ట్‌ను చూసిన దాఖలాలు లేవు. సాధారణంగా ప్రాజెక్టుల ఖర్చు ఎస్కలేషన్ కొన్ని కారణాల వల్ల జరిగితే అది సహజం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అంచనాలు డబుల్, ట్రిపుల్‌గా మారిపోయాయి. ఈ విషయంలో పీసీ ఘోష్ సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అంతేకాదు, టెండర్లు పిలవకుండానే అప్పగించడమో, సిఏజీ స్పష్టంగా “జనిటబీవ టజీలనీబీతీ బినీ బిష్త్రవ ఇనీనిబితీజీఇబినీతీ” అన్న అంశాన్ని ఎత్తిచూపడమో.. ఇవన్నీ అప్పట్లోనే ఆపి, ముఖ్యమంత్రి స్పందించి ఉండాల్సింది. కానీ అప్పుడు స్పందించకపోవడం పెద్ద తప్పిదం.ఇప్పుడు పీసీ ఘోష్ విచారణ ఒక స్కూల్ లో వైవా పరీక్షలా మారింది. ముందుగా ఎవర్ని ఏమి అడుగుతున్నారో చూసి, మూడో వ్యక్తి ప్రిపేర్ అయ్యేలా తయారయ్యే పరిస్థితి కనిపిస్తోందన్నారు.. కనీసం పాస్ మార్కులు కాకపోయినా డీటైన్ కాకూడదనే ప్రయత్నంగా మారింది. అందుకే ఈ విచారణలో పీసీ ఘోష్ రకరకాల కథనాలు చెబుతూ, అన్నీ “క్యాబినెట్ నిర్ణయం” కింద తీసుకురావడం ఆశ్చర్యంగా ఉందన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిన తర్వాత, కాలువలు కొట్టుకుపోయిన తర్వాత, మోటార్లు మొరాయించిన తర్వాత, బ్యారేజ్‌కు బీటలు వారిన తర్వాత నీరు నిల్వ ఉంచలేమన్న విషయమే ప్రధానంగా చర్చకు వచ్చింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఈ సమస్యను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి నివేదించారు. ప్రతి రాష్ట్రంలో స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ అప్పటి ప్రభుత్వ కాలంలో, ఈ మేడిగడ్డ గాని, అన్నారం గాని, సుందిల్ల గాని ప్రాజెక్టులకు సంబంధించి, స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి ఒకసారి కూడా విషయాలను తెలియజేయలేదు. వీటి పరిశీలన కోసం విజిట్ చేయాలని కూడా ప్రయత్నించలేదు. అంతా నా వల్లే... పారుతున్న నీళ్లు, పండుతున్న పంట, వస్తున్న దిగుబడి అన్నట్టుగా అప్పటి ముఖ్యమంత్రి చెప్పడం విచారకరమన్నారు..భారతీయ జనతా పార్టీ మొదటి నుండి ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువస్తూ వచ్చింది. కాళేశ్వరం లో జరిగిన అక్రమాలకు సంబంధించి సీబీఐని విచారణకు చేరవేయాలని మా పార్టీ తరఫున అనేకసార్లు కోరాం. ఈడీ రంగప్రవేశం చేయాలని డిమాండ్ చేశాం. ప్రాజెక్టు లో జరిగిన అవినీతిని తేల్చడానికి ఇది అత్యవసరమైన చర్య. అయినా ఇప్పుడు తుది నివేదిక ఏమి ఇస్తుందో చూడాలి. కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం కాళేశ్వరాన్ని ఏటీఎంగా వాడుకున్న నాయకులనూ, పార్టీలనూ, అప్పటి ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్న విషయాన్ని చాలా స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకువస్తున్నది. మరోవైపు ఏసిబి తన పని తాను చేసుకుంటూ పోతోంది. ఒక్కొక్క అధికారి ఇళ్లల్లో సెర్చ్ చేస్తే, సాధారణ స్థాయిలో కాకుండా, భారీగా అవినీతి, ఆస్తులు, వివరాలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇరిగేషన్ ఇంజినీర్ల అవినీతిని ఏసిబి వెలుగులోకి తీసుకొస్తోంది. అప్పటి ప్రభుత్వాధినేతల అవినీతిని కూడా బయటపెట్టాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు. మేము కోరినట్లు సీబీఐ, ఈడీ రంగప్రవేశం చేయాలన్న డిమాండ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ప్రతి రోజు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జరిగే సిడబ్ల్యూసీ మీటింగ్, బహిరంగ సభ, పార్టీ కార్యక్రమాల్లో ఒకచేత రాజ్యాంగ పుస్తకం పట్టుకుని “మేము రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఉన్నాం” అని చెప్పడం చూస్తున్నాం. తాజాగా ప్రతీ రాష్ట్రంలో రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని కేంద్రం మార్గదర్శక సూత్రాలు పంపించినా, దేశంలోని చాలా రాష్ట్రాలు అమలు చేస్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 18 నెలలుగా గ్రామాల్లో పాలన నిలిపివేసింది. నగరాలు మురికి కూపాల్లా మారాయి. కేంద్రం నిధులు అందించకపోతే సాధారణ కార్యకలాపాలు కూడా ఆగిపోతున్నాయి. ఆర్థిక సంఘం ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రాలకే భవిష్యత్‌లో నిధులు విడుదల చేస్తామని చెప్పినప్పటికీ, ఈ ప్రభుత్వం మాత్రం స్పందించలేదన్నారు.. ఎన్నికలు వస్తున్నాయ్ అంటూ మాటలతో మోసం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పి, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసారు..తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలతో అధికారంలోకి వచ్చామనే నమ్మకంతో కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చి ఎన్నికల్లో గెలవాలని చేస్తు కుట్రను చూస్తున్నాం. ప్రజలు మరోసారి మోసపోయే స్థితిలో లేరు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లోనే వీరిని ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీఏజీ, పిఏసీ, నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ అథారిటీలు ఇచ్చిన నివేదికల్ని కమిషన్ తీసుకున్నదా లేదా అన్నది చూస్తాం. దోషుల్ని కాపాడుతారో, పట్టుకుంటారో తేలుతుంది. కాని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో దోచుకున్నవాళ్లను వదిలిపెట్టబోమని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తోందన్నారు.

## జాతీయ రహదారిపై బోల్తాపడ్డ మామిడిపండ్ల లారీ

షాద్ నగర్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం తిమ్మాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఉదయం మామిడిపండ్ల లారీ బోల్తా పడింది. కర్ణాటక నుండి ఢిల్లీ వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో అందులోని మామిడిపండ్లు రహదారిపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్కు గాయాలయ్యాయి. లారీ బోల్తాపడిందని తెలియగానే, ప్రజలు రోడ్డుపై పడిన మామిడిపండ్లను ఏరుకోవడం ప్రారంభించారు. చేతికి దొరికినన్ని పండ్లను సంచుల్లో, బుట్టల్లో నింపుకుని తీసుకెళ్లారు. కనీసం తిమ్మాపూర్ నుండి కొత్తూరు వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది.

## గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి

హైదరాబాద్ గొల్ల కురుమలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గొల్ల కురుమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ దాదాపు తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు 28 లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత వాటా దక్కాలన్నారు. మంత్రి పదవితో పాటు రెండు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలన్నారు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. పార్టీ అంతర్గత పదవులలో కూడ గొల్ల కురుమలకు స్థానం కల్పించాలన్నారు.

### ప్రజా సమస్యలు వినకపోతే పల్లె బాట కార్యక్రమం ఎందుకు ?

### అత్తా కోడళ్లపై తిరగబడుతున్న పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు

వరంగల్ పాలకుర్తి నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్ళినా అత్త ఝాన్సీ రెడ్డి, కోడలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు నిరసన సెగ తగులుతోంది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం మెత్యతండా గ్రామంలో పల్లె బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి పాల్గోన్నారు. తాగునీటి సమస్య ఉందని, విద్యుత్ అంతరాయం ఉందని, ప్రభుత్వ పథకాల మంజూరులో ఆమె అనుచరులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఝాన్సీ రెడ్డిని గ్రామస్తులు నిలదీసారు. దీంతో అక్కడే ఉంటే దాడి చేసే ప్రమాదం ఉందని భయపడి సైరన్ వేసుకొని ఝాన్సీ రెడ్డి వెళ్లిపోయారు. ప్రజా సమస్యలు విననప్పుడు, ప్రజల కష్టాలపై స్పందించినప్పుడు పల్లె బాట కార్యక్రమం ఎందుకు నిర్వహించారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## యాభై వేలు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు

తాండూరు మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన మ్యాతరి లక్ష్మి, భర్త మ్యాతరి రాములు, మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల కోసం 50 వేల వరకు డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని గ్రామ మాజీ సర్పంచ్ భర్త అడిగినట్టు తెలిపారు. తమ ఇల్లు కూలిపోయి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు గ్రామ ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లంచాలు ఇచ్చే స్తోమత తమకు లేదని తెలిపిన కూడా తమకు ఇల్లు రానట్టు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని చంద్రమంచ గ్రామానికి చెందిన మ్యాటర్ లక్ష్మి కోరింది. తమకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను వేడుకుంటుంది

## రాజీతో కేసుల పరిష్కారం

చేవెళ్ల లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసుల పరిష్కారానికి సులువైన మార్గం లభిస్తుందని చేవెళ్ళ జూనియర్ సివిల్ - జడ్జ్ దశరథ రామయ్య తెలిపారు.ఈ సందర్భంగా శనివారం చేవెళ్ల కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. పెండింగ్లో ఉన్న పలు కేసులు ఇరువురి రాజీతో పరిష్కరించబడ్డాయి. చేవెళ్ళ జూనియర్ సివిల్ జడ్జ్ దశరథ రామయ్య, జడ్జ్ శ్యామ్ కుమార్, రిటైర్డ్ జడ్జ్ లక్ష్మణ్ మాట్లాడుతూ... లోక్ అదాలత్తో విలువైన కోర్టు సమయం వృథా కాకుండా ఇరు వర్గాల వారు రాజీ పడడంతో సులువుగా కేసుల పరిష్కారం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ క్షణికావేశంలో చేసిన తప్పులను తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు.కార్యక్రమంలో సివిల్ జడ్జ్ శ్యామ్ కుమార్, రిటైర్డ్ జడ్జి లక్ష్మణ్,చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు చేవెళ్ళ సీఐ భూపాల్ శ్రీధర్ రెడ్డి ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ చంద్రనాయక్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల సంరక్షణ కొరకు “శక్తి”వంతమైన యాప్.....

## శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోండి... ఆపదనుండి రక్షణ పొందండి.....

## ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



నంద్యాల జిల్లాలో మహిళలు మరియు చిన్నారుల సంరక్షణార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన శక్తి యాప్ సేవలను నంద్యాల జిల్లాలోని మహిళలు మరియు చిన్నారులకు అందించుటకు ఎస్పై/ఏ ఎస్పై స్థాయి అధికారితో ఒక్కో బృందంలో 06 మంది పోలీసు సిబ్బంది మరియు అధికారులు ఉండేట్లు 06 శక్తి పోలీస్ బృందాలను జిల్లలో పనిచేయుచున్నయి, అందులో భాగంగా ఆళ్లగడ్డ, ఆత్మకూరు,డోన్ ,పోలీస్ సబ్ డివిజన్లలో ఒక్కో బృందం పని చేస్తుందని, నంద్యాల కు సంబంధించి సబ్ డివిజన్ పరిధిలో ఒక్క బృందం మరియు నంద్యాల హెడ్ క్వాటర్ కు సంబంధించి 2 బృందాలు పని చేస్తున్నాయి.

## బి.మఠంలో ఘనంగా నిర్వహించిన మాక్ డ్రిల్,యోగాంధ్ర కార్యక్రమం..



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని వీరబ్రహ్మేంద్ర టూరిజం పార్కు నందు ఉండే ధ్యాన మందిరంలో ఇన్చార్జి ఎంపిడిఓ మల్లికార్జున ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ ఘనంగా మాక్ డ్రిల్,యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసమే కాకుండా,ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. పిల్లల్లో మెమరీ పెరుగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్,ఎంఈఓలు పుల్లయ్య,వెంకటేశ్వర్లు,హెచ్ఎం ప్రతాప్ రెడ్డి,సచివాలయ మరియు వెలుగు ఉద్యోగులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

హైదరాబాద్ పేద ప్రజలకు వ్యాధులు సంభవించినప్పుడు ఎక్కడ వెళ్ళలేని పరిస్థితి ఉన్న వారికి మెడికల్ క్యాంపు ఎంతో దోహదపడుతుంది ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు.జనహిత సేవా ట్రస్ట్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్, కిమ్స్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ విచ్చేసి మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఇక్కడ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాలను పరీక్షించుకొని డాక్టర్లను సంప్రదించి మంచి వైద్యం తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరిగే ఇలాంటి హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం



మద్దికేర: అంతర్జాతీయ యోగా మాసోత్సవం సందర్భంగా జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి సూచించారు.ఈ సందర్భంగా శనివారం మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో యోగ శిక్షణ శిబిరాన్ని యోగ ట్రైనర్ హెల్త్ ప్రొవైడర్ ఐశ్వర్యచే ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ సంపూర్ణ కుటుంబానికి యోగాతోనే సాధ్యమని, ఒత్తిడి లేని జీవితం మరియు రోజువారి పనిలో యోగా ఒక భాగం కావాలని, మన దైనందిన జీవితంలో ప్రతిరోజు యోగా చేయడంతో,అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు,మధుమేహం వంటి వ్యాధులను జయించవచ్చని, మన జీవన శైలిలో మార్పులు తీసుకురావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అరుణ,మంజుల,వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యూలైన్లలో అష్ట కష్టాలు
## గంటల తరబడి నిరీక్షణ
## అధికారుల తీరుపై అరుపులు, కేకలు



శ్రీకాళహస్తి జూన్ 14 వారాంతపు రద్దీతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తజనసంద్రంగా మారింది. ముక్కంటీశుని దర్శనం కోసం రెండవ శనివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వదర్శనంతోపాటు రాహు కేతు పూజలకు సంబంధించిన క్యూలైన్లు ప్రత్యేక శీఘ్రదర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఉక్కపోత కారణంగా భక్తులకు అవస్థలు తప్పడం లేదు అయితే అడ్డదారి దర్శనాలు నిలువరించడంలో ఉద్యోగులు విఫలమయ్యారు. క్రింది స్థాయి ఉద్యోగుల సహకారంతో దళారులు యదేచ్ఛగా భక్తులను అడ్డదారిలో తీసుకెళ్లి దర్శనాలు చేయించి జేబులు నింపుకుంటున్నారు. దీంతో సామాన్య భక్తులు కొంత మేర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఉన్నత అధికారులందరూ వీఐపీలు సిపార్సు దర్శనాలకు వచ్చే సేవల్లో తల మునకలయ్యారు. సామాన్య భక్తుల బాగోగులు పట్టించుకునే వాళ్ళు లేకపోవడంతో అవస్థలు తప్పలేదు.

# బ్రహ్మంగారి సన్నిధిలో తెదేపా యువ నేతలు



బ్రహ్మంగారిమఠం తన పెళ్లిరోజు సందర్భంగా కాలజ్ఞాని శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి దర్శించుకున్న మండల తెదేపా నాయకుడు ×కానాలమల్లికార్జున రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామిని రెండవ కుమారుడు వీరభద్రయ్య స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన ను శాలువా తో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట నాగయ్య యాదవ్, పుట్టాల శివ తదితరులు ఉన్నారు.

# బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించిన డాక్టర్ చంద్రప్ప




శ్రీకాళహస్తి జూన్ 14 ప్రపంచ బ్లడ్ డొనేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమానికి బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప విచ్చేసి బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేష్ క్యాంపులో 26 మందికి పైగా యువత రక్తదానం చేశారు. స్ట్రెంత్ జిమ్ క్లబ్ నిర్వాహకులు ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో రక్తదానం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దేహ దారుఢ్యంతో ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో ముందుండాలని ఈ రక్తదాన శిబిరం పాల్గొన్న యువత అందరిని అభినందిస్తూ వారిని శాలు వులతో సత్కరించి సర్టిఫికెట్ ప్రధానం చేశారు అలాగే ఏరియా హాస్పిటల్ వైద్య బృందాన్ని అభినందిస్తూ ఇలాంటి రక్తదాన శిబిరాలు మరెన్నో ఏర్పాటుచేసి పేదల ప్రాణాలను కాపాడడానికి కృషి చేయాలని ,రోగుల పట్ల ప్రేమ, దయాగుణంతో వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది సుజాత,తాజీదా, జయ బాలాజీ, లక్ష్మణ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి ప్రధాన కార్యదర్శిగా శమీం ఆగా

హైదరాబాద్ జూన్ 14 టి పిసిసి ప్రదాన కార్యదర్శిగా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు శమీం ఆగా నియమిర్తులైనారు. ఇటీవల ఏఐసిసి ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర కార్య వర్గం లో పిసిసి ప్రదాన కార్యదర్శిగా ఆమెకు చోటు దక్కింది. ఈ సందర్భంగా శనివారం గాంధి భవన్ లో పిసిసి రాష్ట్ర అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి బోకే శాలువాతో ఘనంగా సత్కరించారు. శమీం ఆగ గత 30 సంవత్సరాల క్రితం పార్టి సామాన్య కార్యకర్తగా చేరి అంచెలంచలుగా ఏదుగుతూ నేడు పార్టి రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా నియమితులైనారు. గతం లో పార్టీ మీడియా ఇంచార్జ్ గా, పార్టీ మహిళా కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ గా పార్టీ కి సేవలను అందించారు. తనకు ఈ పదవిని ఇచ్చిన ఏఐసిసి అద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ,పార్టీ అధినేత రాహుల్ గాంధి, అందుకు సహకరించిన పార్టీ రాష్ట్ర అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్త్ ప్రైమరీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

మైదుకూరు బ్రహ్మంగారిమఠం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను శనివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేసి తలుపులకు తాళాలు వేసి ఉండటంతో ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ సంబంధిత సిబ్బంది డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాల్సిన డాక్టర్లు ఇతర సిబ్బంది అందుబాటులో లేకపోగా కనీసం తలుపులు కూడా తీయకపోవడం దారుణమని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే చరవానిలో కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేయాలంటూ ఆయన ఆదేశించారు అంతేకాకుండా హాస్పిటల్ లో పనిచేసే సిబ్బంది రక్త సేకరణ పరికరాలను హాస్పిటల్ బయట ఉంచిన ఆరోగ్య సిబ్బందిపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎక్కడో ఉన్న హాస్పిటల్ ను ప్రజల సౌకర్యార్థం కోసం ఇక్కడికి తెచ్చి పెడితే సిబ్బంది లేకుండా డాక్టర్ లేకుండా హాస్పిటల్కు తాళాలు వేయడమేంటని శాసనసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఉద్యోగులు తమ విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అసహనం వ్యక్తం చేశారు ఈ ఇష్యూ పైన కడప జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఫోన్లో చర్చించి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు విన్నవించగా ఎమ్మెల్యేకు కలెక్టర్ బదులిస్తూ సంబంధిత సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ చెప్పారు శాసనసభ్యులు వెంటా మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర సుబ్బారెడ్డి పుట్టా ప్రభాకర్ కటారి కృష్ణ దాసరి బాబు ఇతర నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నన భోజన కార్యక్రమం
## ఏడవ రోజు విజయవంతం



ఎమ్మిగనూరు, జూన్ 14 డీఎస్సి పరీక్షల కోసం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ఎమ్మిగనూరు పట్టణానికి వస్తున్న అభ్యర్థుల కోసం బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భోజన కార్యక్రమం ఈరోజు ఏడవ రోజుకు చేరింది. బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది.

×ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ హాజరై, డీఎస్సీ అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం బుట్టా ఫౌండేషన్ చేస్తున్న ఈ మంచి ప్రయత్నం ఎంతో అభినందనీయం అని వారు ప్రశంసించారు. "మీరు సంకోచం లేకుండా వచ్చి భోజనం చేయండి. ఇది మీ విజయం కోసం చేస్తున్న సేవ" అని,అభ్యర్థులను ఉద్దేశించి వారు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

×కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# యోగాంధ్ర లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి
### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి, యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇందిరా మైదానం ఇండోర్ మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి, పాల్గొని యోగా చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనము గడిచిన మే 21 నుంచి జూన్ 21 తారీకు వరకు యోగాంధ్ర క్యాంపెన్ లో భాగంగా జూన్ 21 తారీఖున గౌరవ ప్రధానమంత్రి గారు విశాఖపట్నం రానున్నారు అని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం భాగంగానే మూడు వారాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ ని ప్రతి విలేజ్ వార్డ్ లో ఉన్నటువంటి అందరిని కూడా మనము ప్రజల్ని రిజిస్ట్రేషన్ చేసి వాళ్ళని సుమారుగా జిల్లాలో 6200 వెన్యూలను గుర్తించి అక్కడ మనము ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈరోజు 14న పెద్ద ఎత్తున 21 తారీకు రిహార్ సెల్ కార్యక్రమం కింద ఇరవై తారీఖున మనం జిల్లాలో రెండు 6200 వెన్యూలను నియోజకవర్గం, జిల్లా పరిధిలో యోగా కార్యక్రమాల ను యోగా ప్రోటోకాల్ కూడా ఆచరించడం జరిగింది అని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లోనూ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట పాఠశాల, కళాశాలలోలోని కాలేజ్ పిల్లలు అందరు కూడా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొనీ ఉన్నారని అని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షలు సిటిజన్స్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరిని కూడా దశలు వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగా అనేది మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలని ఉద్దేశంతో 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క పౌరుడు కూడా యోగాన్ని వాళ్లు దినచర్యలో భాగంగా ప్రతిరోజు చేయాలనేది ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యమైనటువంటి ప్రదేశాల్లో మనము యోగాన్ని నిర్వహిస్తున్నాం చంద్రగిరి కోట చేసాము అదేవిధంగా అతి త్వరలోనే శ్రీకాళహస్తి టెంపుల్, పులికాట్ సరస్సు, శ్రీహరి కోట దగ్గర కూడా చేయబోతున్నాం అదేవిధంగా ఈ వారంలోనే మనము సెలబ్రిటీస్ అందరితో కూడా తిరుపతి పట్టణంలో కూడా 5000 మందితో మనము యోగాన్ని ఆచరించడం జరుగుతుందని తెలిపారు. యోగాంధ్ర లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్ , తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడి అభయం



తిరుపతి, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 09.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు.

ఉదయం 7 - 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి 8.41 - 8.55 గం.ల మధ్య రథారోహణం, 8.55- 8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 09.00 - 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు.సా. 5.30 - 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. రాత్రి 07.00 - 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.

జూన్ 15న చక్రస్నానం, ధ్వజావరోహణం :

జూన్ 15 ఆదివారం ఉదయం 08.00- 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 - 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00- 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 - 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# పెండింగ్ బిల్లులు చెల్లించండి
## మాజీ సర్పంచుల వేడుకోలు

హైదరాబాద్ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ మాజీ సర్పంచులు వినూత్న రీతిలో నిరసనకు దిగారు. హైదరాబాద్ ఖైరతాబాద్ లోని తెలంగాణ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు చేపట్టిన మాజీ సర్పంచులు... కమిషనర్ లేకపోవడంతో కార్యాలయం గేటు కు వినతిపత్రాన్ని ముడుపు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ యాదయ్య గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించామని అంటుందని... కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులను విడుదల చేశారన్నారు. తాము అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే , తమకు ఇవ్వకండ కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి అంటున్నారని ... ముందు తమ పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

# చెరువులో జారిపడి బాలుడు మృతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 14 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం, మండల పరిధిలోగల అప్పాజీపల్లి గ్రామానికి చెందిన సతీష్ రావు, (14) సంవత్సరాలు, సరదాగా తన మిత్రులతో కలిసి, చాపల వేటకు వెళ్లి, ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఈత రాక బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది, పోలీసుల, కుటుంబీకుల, కథనం ప్రకారం అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన, గణపురం సాయిలు తన కుటుంబంలో సభ్యులతో బతుకుజరువు కోసం హైదరాబాదులోని జగద్గిరిగుట్టలో, జీవనం సాగిస్తున్నాడు, పని నిమిత్తం తన తన స్వగ్రామానికి భార్య ఇద్దరు కొడుకులతో, స్వగ్రామానికి రాగా, చిన్న కుమారుడు సతీష్ రావు, (14) సం, తన మిత్రులతో కలిసి సరదాగా చేపల పట్టడానికి వెళ్ళినట్టు ప్రమాదవశాత్తు కాలుజారి , చెరువులో పడి ఈతరాక మృతి చెందినట్లు, ఎస్ఐ శంకర్ తెలిపారు, మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేయడం జరిగిందని, పోస్టుమార్టం నిమిత్తం మృతున్ని, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఇండ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు వరం



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి (జూన్ 14 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, సొంత గూడు లేని నిరుపేదలకు, ఇందిరమ్మ ఇండ్ల పథకం వరమని, అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కొప్పుల శేషారెడ్డి, నాయకులు సుభాష్ రావు, లు అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని, బహిరాన్ దిబ్బ, సీతానగర్, ముప్పారం, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంలోని ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు, సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని వారు అన్నారు,( బీఆర్ఎస్) ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని, చెప్పి ప్రజలను మోసం చేసిందని, స్థానిక మాజీ ఎమ్మెల్యే, తన సొంత గ్రామంలో కూడా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించలేదని,వారు దుయ్యబట్టారు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగమంతమైందన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని, ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని వారు తెలిపారు, మండలానికి 400, ఇండ్లు మొదటి విడతలో మంజూరు కావడం జరిగిందని, ఇండ్లు లేని ప్రతి పేదవాడికి, సొంతింటి కల తీర్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని, పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కౌశిక్, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ గుప్తా, బెతయ్య, జైపాల్,విఠల్ రెడ్డి, యాదగిరి, నాగయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 14:**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పర్సనల్ మేనేజర్ ఎస్ .శ్యాంసుందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పర్సనల్ డిపార్ట్మెంట్ లో డి.వై.పి.ఎం గా విధులు నిర్వహించిన సత్య బోస్ సీనియర్ పి.ఓ, పి. విశ్రాంత్ లు మందమర్రి ఏరియా నుండి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు స్టాఫ్ జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా సత్యబోస్, పి .విశ్రాంత్ పర్సనల్ డిపార్ట్మెంట్ లో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.వై.పి.ఎం ఏం.డి ఆసిఫ్, కార్తీక్, సత్యనారాయణ, వంశీ, పర్సనల్ డిపార్ట్మెంట్ ఎం. రాజలింగు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 14 :** అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళ-శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉ పకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు,14 బ్యాటరీ వీల్ చైర్స్,18మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు,1బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు,14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య),22 టాబ్స్,25జి స్మార్ట్ ఫోన్,11చేతి కర్రలు,3 వీల్ చైర్లు,1చెవిటి మిషన్,6 ట్రై సైకిల్లు,6 వీల్ చైర్స్, 23 క్రచెస్,2 చెవిటి మిషన్లు,23 వాకింగ్ స్టిక్స్,11స్మార్ట్ కేన్స్,11ఎం.సి. ఆర్.చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు.అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని,ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం.155326 లో సంప్రదించాలని,అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణా రాష్ట్రం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాకేటీ శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు కె.నర్సింగ్‌రావ్ నేత తదితరులు

# పాల కేంద్రం అధ్యక్షునిగా ల్యాగల సంపత్.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం),** ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో కేఎంపిఎల్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులుగా ల్యాగల సంపత్ ను శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్ గా ఎండి రంజాన్, పయ్యావుల కనకయ్య, ల్యాగల నరేందర్, అశీల రాజయ్య, కేతిరెడ్డి రమేష్ రెడ్డి, కరవేద భాగ్య మల్లారెడ్డి, కోలాపురం సుశీల- బాలయ్య, కేతిరెడ్డి ప్రదీప్ రెడ్డి, కౌటం శ్రీనివాసులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుని మరియు డైరెక్టర్స్ లను కాంగ్రెస్ పార్టీ మాలకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండారు రవి, ఆ రకాల రంజిత్ రెడ్డి, తిరుపతి, కిషన్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, రాజయ్య, సూపర్వైజర్ల వెంకటరమణారెడ్డి, సతీష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరో 10 మంది భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూముల కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం రోజున చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, వేములవాడ ఆర్డిఓ రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజా మార్గం జాతీయ లోక్ అదాలత్: పి నీరజ




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 14 (ప్రజాబలం ప్రతినిధీ)** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది.జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం చైర్మన్, డీఎల్ఎస్ఏ రాజన్న సిరిసిల్ల. పి. నీరజ మాట్లాడుతూ రాజీమార్గమే రాజా మార్గమని కోర్టులలో పెండింగ్ లో ఉన్న అన్ని సివిల్ కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోగలరని సూచించారు..జీవితం చాలా చిన్నదని మీరందరూ ఎలాంటి గొడవలకు తావివ్వకుండా జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరారు, జాతీయ లోక్ అదాలత్ విజయానికి సహకరించడంలో పోలీసులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మీడియా పనితీరును ప్రశంసించారు.

ఈ కార్యక్రమం లో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి బి.పుష్పలత, అదనపు ఎస్.పి.డి.చంద్రయ్య, డిఎల్ఎస్ఎ కార్యదర్శి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి.పి.లక్ష్మణాచారి, మేజిస్ట్రేట్లు.ఎ.ప్రవీణ్, కె.సృజన, మిస్.జి.మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు.జె.శ్రీనివాస్ రావు, లోక్ అదాలత్ సభ్యులు.సిహెచ్.భాస్కర్,.ఎ.వేణు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయవాదులు, పోలీసులు, న్యాయవాదులు, శిక్షదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, 12,856 కేసుల ను పరిష్కరించడం జరిగిందని .

కేసుల వివరాలు:

మోటార్ వాహన ప్రమాద కేసులు: 19

సివిల్ తగాదాలు : 07

క్రిమినల్ కేసులు: 396

ఎక్సైజ్ కేసులు: 23

చెక్ బౌన్స్ కేసులు : 08

కుటుంబ తగాదాలు : 09

సైబర్ క్రైమ్ : 53


బ్యాంకు కేసులు : 12

బిఎస్ఎన్ఎల్: 18

డ్రంక్ అండ్ డ్రైవ్ : 2001

ట్రాఫిక్ చలాన్ కేసులు : 10,199 పరిష్కరించడం జరిగిందని తెలిపారు.

# గుడ్ మార్నింగ్ మణికొండా కార్యక్రమంపై 100 రోజుల నివేదిక.








భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తలపెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ దిగ్విజయంగా 100 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భముగా శనివారం రోజున అల్కాపూర్ టౌన్షిప్ ది సెలబ్రేషన్స్ హాల్ కు మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేందర్ నగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి విచ్చేసినారు. కిక్కిరిసిన కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసిన కార్యక్రమానికి అధ్యక్షుత వహించిన సీతారాం ధూళిపాళ తన సందేశం ద్వారా గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని 2025 మార్చి 3 న మొదలుపెట్టి నుండి ప్రజల వద్దకు చేరుకుని వారితో మమేకమై పరిష్కారము లేని దీర్ఘకాలిక పౌర సంబంధిత సమస్యలు తెలుసుకొన్న సారాంశంలో మణికొండ లో గత 5 సంవత్సరములు కాంగ్రెస్ బీజేపీ ఆధ్వర్యంలోని మున్సిపల్ కౌన్సిల్ అనేక ముఖ్యమైన అంశాలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని. ప్రజలతో జరిగిన పరస్పర చర్యల్లో 95 శాతం మంది ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ మా ప్రయత్నాలను అభినందించారు.

మణికొండ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైన అంశాల్లో ముఖ్యంగా 2019 లో 45 లక్షల బడ్జెట్‌తో పునాది రాయి వేసిన అంబేద్కర్ భవన్‌పై ఎలాంటి చర్యలేదు, ఇది భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయిన సంవత్సరం కాబట్టి బాబాసాహెబ్‌కు అవమానకరం.

పుప్పాలగూడ గ్రామం నుండి శ్మశాన వాటికకు వెళ్లే పాత రోడ్డు ఒక బిల్డర్ ఆక్రమించు కోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నను ఎటువంటి చర్యలేదు.

మారుతీ నగర్, వెంకటేశ్వర కాలనీ, తిరుమల హిల్స్, పంచవటి కాలనీ మొదలైన చోట్ల కాలిస్థలంలు పరిరక్షించడంలో ఎటువంటి చర్య లేదు. తిరుమల హిల్స్‌లో హైడ్రా అధికారులను సంప్రదించిన తర్వాతే రికవర్ చేయగలిగారు. అలాగే హై టెన్షన్ వైర్ లైన్ల కింద వెంకటేశ్వర కాలనీ రోడ్డుకీ చర్య లేదు. ట్రయల్స్ దగ్గర హై టెన్షన్ వైర్ లైన్ల కింద బాక్స్ డ్రైన్ కమ్ రోడ్డు పైనా చర్య లేదు.

పుప్పాలగూడలో ధోబీ ఘాట్ అభివృద్ధిపై 2 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదు. బుల్కాపూర్ నాలా మరియు పాండెన్ వాగు నాలకు సంబంధించి దుర్వాసన మరియు దోమల సమస్యను నివారించేందుకు ఎటువంటి చర్యలేదు.

గత సంవత్సరం వరకు మున్సిపాలిటీ మొత్తం పరిధిలో రోడ్డు మరమ్మత్తులపై ఎటువంటి చర్య లేదు మరియు రోడ్ వెడల్పు పనుల పైనా చర్యలు లేవు. అక్రమ నిర్మాణాలపై ఎటువంటి నియంత్రణ చర్య లేదు.

ప్రాపర్టీ ట్యాక్స్ పెంపు అంశంపై కౌన్సెల్ లో ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదు.

మణికొండ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, ముఖ్యంగా 40 హైరైజ్ అపార్ట్‌మెంట్లు నిర్మాణంలో ఉన్న నేపథ్యంలో సమగ్ర డ్రెయినేజ్ ప్రణాళికపై ఎటువంటి చర్చ లేదా తీర్మానం లేదు.

నీటి రిజర్వాయర్లు 2025 ఫిబ్రవరి 6న ప్రారంభించ బడ్డప్పటికీ, వాటిని వినియోగంలోకి తేవడంలో ఎటువంటి చర్య లేదు.

పరిశుభ్రత కార్మికుల జీతాలు, ఉద్యోగుల సంఖ్య, జీవన ప్రమాణాలు పెంచే దిశగా మున్సిపల్ కౌన్సిల్ ఎటువంటి చర్య తీసుకోలేదు. వీధి శు నకాలకి ఆశ్రయం కల్పించే హోం ఏర్పాటుపై ఎటువంటి చర్య లేదు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ఎటువంటి చర్యలు లేవు.

విద్యుత్ సరఫరాకు ఉన్న డిమాండ్‌ను ప్రాజెక్ట్ చేయడంలో మున్సిపాలిటీ విఫలమైంది.

ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల కోసం పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటులో సరైన చర్యలు లేవు.

స్ట్రీట్ వెండర్ల చట్టం 2014 అమలులో ఎటువంటి పురోగతిలేదు. ఫలితంగా వీరికి జీవన ప్రమాణాల్లో ఎటువంటి మెరుగుదల లేదు. రెడీ మిక్స్ కాంక్రీట్ ఉత్పత్తి కేంద్రాలకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు అమలు లోనూ, వారి ట్రక్కుల రాకపోకల వల్ల దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ లోనూ మున్సిపాలిటీ విఫలమైందనీ తెలియ పరచారు.



అటు పిమ్మట సబితా ఇంద్రారెడ్డి పార్టీ సంస్థాగత ఖాళీలను భర్తీ చేయడం జరిగినది.

## బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల సందర్శన.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** ఎల్లారెడ్డిపేట మండల బీజేవైఎం శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూలు సందర్శించడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలో టెక్స్ట్ బుక్స్ గాని, నోట్ బుక్స్ గాని అమ్మ వద్దని ఆంక్షలు ఉన్నప్పటికీ శ్రీ చైతన్య విద్యాలయం లో అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తూ శ్రీ చైతన్య స్కూల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల జేబులకు తూట్లు పొడుస్తున్నారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పుస్తకాలను ఓ పార్టీ కార్యాలయం వెనుక సందులో గల భవనంలో భారీగా డంపు చేసి అధిక రేట్లకు అమ్ముతున్నారని, ఇట్టి విషయాన్ని గ్రహించిన బీజేవైఎం నాయకులు సంబంధిత పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట ఎంఈఓ కు విజ్ఞప్తి చేశారు. ఒక్కో విద్యార్థిపై సుమారు కేవలం పుస్తకాల రూపంలో 5000/- రూపాయలకు పైగా వసూలు చేస్తూ, దోపిడికి పాల్పడుతున్నారని ఎల్లారెడ్డిపేట మండల బీజేవైఎం నాయకులు ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు పాఠశాల వద్దకు చేరుకొని బీజేవై నాయకులను శాంతింప చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రతి ప్రైవేటు పాఠశాలను ఇదే విధంగా సందర్శించడం జరుగుతుందని, పేద విద్యార్థుల నుండి అధిక పీసులు వసూలు చేస్తుంటే, చూస్తూ ఊరుకోము, దోపిడికి పాల్పడుతున్న ప్రతి పాఠశాలను విద్యాశాఖ అధికారులు సందర్శించి అట్టి ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల నాయకులు బాలా గౌడ్, బొమ్మిడి శ్రీకాంత్, కన్నమేని వినయ్ రెడ్డి, షాగా లక్ష్మణ్, దండు నవీన్, ప్రకాష్, యుగంధర్, చందు, తిరుపతి గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రక్తదాత అవార్డును అందుకున్న మోతే రాజిరెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రపంచ రక్తదాతల దినోత్సవంను పురస్కరించుకొని కామారెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగాల ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ మరియు పీజి కళాశాలలో నిర్వహించిన ఉత్తమ రక్తదాతల పురస్కారాల అభినందన, సన్మాన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ వి ఆర్ వి ఆర్ వరప్రసాద్ చేతుల మీదుగా సర్టిఫికెట్, అవార్డును అందుకున్న టిఎన్ఎస్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ




వేములవాడ హడాక్ కమిటీ సభ్యులు మోతే రాజిరెడ్డి ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేయడమే కాకుండా ఇతరులకు రక్తం అవసరం ఉందని తెలియజేయగానే సకాలంలో స్పందించి రక్తాన్ని ఏర్పాటు చేసినందుకు ఐవీఎఫ్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నీల బాలు, మోతే రాజిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్, ఉపాధ్యక్షులు వెంకటరమణ, డిన్ నవీన్, ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, శంకర్, సాయి కృష్ణ, అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ సమస్యలు పరిష్కరించాలని వినతి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 14:**నాచారం డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి నాచారం కు చెందిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ ఎరుపుల నాగరాజు వినతి పత్రం అందించారు. నాచారం డివిజన్ లోని అంబేద్కర్ నగర్ బస్తీ కి సంబందించిన స్మశాన వాటిక మరియు బస్తీ సమస్యల పరిష్కరించాలని కోరారు. ఎంపీ నిధుల నుండి డివిజన్ లోని కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్స్, డ్రైనేజీ పైప్ లైన్స్ కొరకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షుడు కొమ్మగాళ్ల నవీన్, సీనియర్ నాయకులు రాగి మోహన్ రెడ్డి, మల్క ప్రకాష్, ఆర్ . కె, శ్రీమూర్తి, బాలు, ఉదయ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండి

### పిడుగురాళ్ల పీహెచ్సీలో రక్తదాన శిబిరం

పిడుగురాళ్ల, రక్తం ఇవ్వండి- ఆశను పంచండి, కలిసి మనం ప్రాణాలు కాపాడుదాం!! అనే నినాదంతో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో శనివారం పిడుగురాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. నరసరావుపేట ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 35 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్ .సి డాక్టర్స్ ప్రభావతి, రమాదేవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ఐసిటిసి సిబ్బంది, ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఎల్ .డబ్ల్యూ .ఎస్. లింక్ వర్కర్స్ దీన కుమారి, సాగర్,చిన్ని, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# గోశాలలో సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు

## 40 పోస్టులకు 200 మందిని ఇంటర్వ్యూ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## త్వరలో నియామక పత్రాల అందజేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 14 (ప్రజాబలం ప్రతినిధి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలో సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజన్న ఆలయానికి సంబంధించిన వేములవాడ సమీపంలోని తిప్పాపూర్ గోశాలలో సిబ్బంది నియమాకానికి ఇటీవల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ పోస్టులకు దాదాపు 250 మంది దరఖాస్తు చేసుకోగా, శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంటర్వ్యూలు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ అధికారులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్హత, పని అనుభవం తదితర వివరాలను అభ్యర్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. 40 మందిని ఎంపిక చేసి త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన సిబ్బంది నియామకంతో గోశాలలో కోడెల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రత తదితర సమస్యలు పరిష్కారం కానున్నాయని వివరించారు.

# వేములవాడ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ పట్టణంలోని 5,6,9,10 వార్డులలో పలు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ పనుల అభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత పది సంవత్సరాలలో, గత ప్రభుత్వ హయాంలో పడవు బడ్డ పనులను పూర్తి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పట్టణంలో పలు సామాజిక భవనాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నాంపల్లిలో మహిళా సంఘ భవనానికి, కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు చెప్పేదే వింటూ ముందుకు పోతున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు.



గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో మంజూరు చేయని నూతన రేషన్ కార్డులు, ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. పేద ధనిక తేడా లేకుండా రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు.

వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు కోసం 47 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. శుక్రవారం రోజున 40 మందికి నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు, శనివారం రోజున మరో 10 మందికి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు. త్వరలోనే రోడ్డు వెడల్పు, ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీర్వాదాలు అందజేయాలని ఆయన కోరారు.

ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు లేని వారు ఎలాంటి ఆందోళనలు పడకూడదు అన్నారు. మరో విడతలో తప్పకుండా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రాజకీయాలకతీతంగా వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

త్వరలోనే రెండవ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. వేములవాడ పట్టణంలో ప్రతి వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి పూలె విగ్రహానికి భూమి ..



**రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్-14 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి పూలె విగ్రహానికి భూమి కార్యక్రమానికిముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహనీయుల ఆశయాలను ముందు తరాలకు తెలిసేలా చూడాలి. ఆదర్శ దంపతులు విగ్రహాలు గ్రంథాలయం ముందర ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం కొనియాడారు.

మొన్నటి రోజున హైదరాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి మహాత్మా జ్యోతి బాపులె జీవిత కథ ఆధారంగా నిర్మించిన సినిమాను చూడటం జరిగింది. త్వరలో హిందీ లో ఉన్నా ఆ సినిమాని తెలుగులో అనువదించి పాఠశాలల్లో విద్యార్థులకు చూపెట్టాలని. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మూడు గంటల్లోనే ఆనాటి ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతి బాపులె పెరు పెట్టడం జరిగింది గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాలకు ప్రజా ప్రభుత్వంలో సమ న్యాయం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కల రాము, బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు చొప్పదండి ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కట్కూరి శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ పట్టణ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేత కట్కూరి శ్రీనివాస్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్ ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ కండువా కప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తనను ఆకట్టుకున్నాయని, ప్రజల కోసం మరింతగా పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నానని కట్కూరి శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కట్కూరి శ్రీనివాస్ వెంట దాదాపు 200 మంది కార్యకర్తలు కూడా కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ చేరికలతో వేములవాడ పట్టణ రాజకీయాలు హాట్ టాపిక్ గా మారాయి. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పేర్కొన్న రు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమా - లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దైతకుమార్, కృష్ణ, నాగరాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పార్టీ నేతలు బింగి మహేష్, గూడూరి మధు, పాత సత్యలక్ష్మి, తోటలహరి, పీర్ మమ్మద్, భాశెట్టి రవీందర్, పులి రాంబాబు గౌడ్, పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య, ఇప్పప్పుల అజయ్, మైలారం రాము, ఎర్ర శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# ప్రజాపాలనలో చెన్నూరు నియోజకవర్గానికి మహర్దశ

**-ఇసుక దందా ఇకపై చెల్లదు**

**విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ**

**తెలంగాణ గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 14**ప్రజా పాలనలో చెన్నూరు నియోజకవర్గానికి మహార్దశ పట్టణ ఉందని తెలంగాణ గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డ వివేక్ వెంకటస్వామి అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శనివారం తొలిసారి చెన్నూర్ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన డా. వివేక్ వెంకటస్వామికి ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. తన నియోజకవర్గమైన చెన్నూరు లో తొలిసారి పర్యటించారు. ఈ సందర్భంగా జైపూర్ ఎక్స్ రోడ్, ఇందారం, రసూలుపల్లి, భీమారం, కిష్టంపేట, చెన్నూరు పట్టణం, రామకృష్ణాపూర్, మందమర్రి లలో భారీ జన సందోహం ఏర్పడింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గజమాలు, డీజేలు, బ్యాండ్ బాజాలు, డ్యాన్సులతో సభలు, ర్యాలీలను నిర్వహిస్తూ జయజయహేలు పలికారు. ప్రతి గ్రామంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి తమ హృదయపూర్వక ప్రేమను వ్యక్తపరిచారు. చెన్నూరు పట్టణ కేంద్రంలో పలు చోట్ల బాణాసంచా కాల్చి, పూలవర్షంతో మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలన్నారు. మీరు చూపిన ఈ ప్రేమకు నేను మరింత పని చేసి చూపిస్తాను. ఇసుక దందా పూర్తిగా అడ్డుకున్నాననీ నైతికతతో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వాల అవినీతి మూలంగా మీరు నష్టపోయారనీ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనలో పారదర్శకత తీసుకువస్తోందన్నారు. ప్రతీ గ్రామానికి ?50 లక్షల నిధులు కేటాయించనున్నామని. విద్య, ఆరోగ్యం, రహదారులు, ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక



దృష్టి సారించబోతున్నామన్నారు. సోమనపల్లి నిర్మాణం జరుగుతోందని. ప్రతి గ్రామంలో ?200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి అర్హుడికి

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com